ప్రజాశక్తి

శుక్రవారం 14 నవంబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

భారీగా తగ్గిన
మిర్చి సాగు

- అన్‌సీజన్‌లో ధరల పెరుగుదల
- గుంటూరు, పల్నాడులో 1.22 లక్షల ఎకరాల్లోనే సేద్యం

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఈ ఏడాది మిర్చి సాగు గణనీయంగా తగ్గింది. గత సీజన్ లో ఎదురైన ఇబ్బందులు దృష్ట్యా మిర్చి సాగు పై రైతులు ఆసక్తి చూపడం లేదు. ప్రతి ఏటా రెండు జిల్లాల పరిధిలో లక్షా 65 వేల నుంచి రెండు లక్షల ఎకరాల్లో మిర్చి సాగవుతుంది. అయితే ఏడాది ఇప్పటివరకు పల్నాడు జిల్లాలో లక్షా 12 వేల ఎకరాలు, గుంటూరు జిల్లాలో 10 వేల ఎకరాల్లోనే సాగు చేశారు. రబీలో కొంత మంది మిర్చి సాగు

▶ 2లో

శ్రామిక మహిళల హక్కుల కోసం
ఉధృత పోరాటాలు

- లైంగిక వేధింపుల చట్టంపై ప్రభుత్వం ప్రచారం చేయాలి
- కమిటీల ఏర్పాటుతోపాటు పని ప్రదేశాల్లో సదుపాయాలు కల్పించాలి
- శ్రామిక మహిళ జిల్లా సదస్సు డిమాండ్

ప్రజాశక్తి - మంగళగిరి

శ్రామిక మహిళ హక్కుల కోసం పోరాటాలను ఉధృతం చేయాలని శ్రామిక మహిళ రాష్ట్ర నాయకులు దయ రమాదేవి అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం నిర్వహించిన శ్రామిక మహిళ జిల్లా సదస్సుకు జిల్లా నాయకురాలు జి.రమణ అధ్యక్షత వహించగా రమాదేవి మాట్లాడారు. లైంగిక వేధింపుల చట్టంపై ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలన్నిటిలోనూ విస్తృతంగా ప్రచారం చేయాలని, లైంగిక వేధింపుల నిరోధానికి కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాన పనికి ▶ 2లో

మాట్లాడుతున్న దయా రమాదేవి

- నేడు జిల్లా వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు
- పీడీకి అంగన్వాడీ వర్కర్స్-హెల్పర్స్ యూనియన్ వినతి

అంగన్‌వాడీ సెంటర్ల
విలీనం వద్దు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూలు పిల్లలు తగ్గిపోతున్నారనే సాకుతో అంగన్వాడీ సెంటర్లను ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ - హెల్పర్స్ ▶ 2లో

క్యాంటీన్‌లో నాసిరకం భోజనం, భద్రత లోపాలపై
కోకోకోలా కార్మికుల ఆవేదన

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

పనిభారం, భద్రతా ప్రమాణాలు లేకపోవడం, నాసిరకం భోజనంపై మండలంలోని ఆత్మకూరు హిందుస్థాన్ కోకోకోలా బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ కార్మికులు ఆవేదనకు గురయ్యారు. పని పరిస్థితులు దారుణంగా ఉన్నాయని కంపెనీ మెయిన్ గేటు వద్ద గురువారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు నాగళ్ల శ్రీధర్, గౌరవాధ్యక్షులు రఘుపతుల రామ్మోహనరావు, ప్రధాన కార్యదర్శి వలివేటి ఆదినారాయణ మాట్లాడుతూ ఈ అంశాలపై ఆరు నెలల క్రితమే అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు. క్యాంటీన్‌లో అందించే భోజనంలో నాణ్యత లేకపోవడంతో కార్మికులు అనారోగ్యానికి గురవుతున్నారుని చెప్పారు. ప్రొడక్టివిటీ మీటింగ్‌లలో కూడా సమస్యను ప్రస్తావించినా యాజమాన్యం ▶ 2లో

వరిని పాడు చేస్తున్న పందులు

ప్రజాశక్తి- తాడేపల్లి : పోలకంపాడు ప్రాంతంలో వరి రైతులకు కష్టం వచ్చి పడింది. ఇటీవల వచ్చిన తుపానుతో నష్టపోయిన రైతులు పందులు వల్ల మరింత నష్టపోతున్నారు. పంట చేతికొచ్చే సమయంలో పందులు పొలాల్లో పడి పాడు చేస్తున్నాయి. దిగుబడి తగ్గుతుందన్న దిగులుతో ఉన్న రైతును ఇది మరింద ఆందోళనకు గురిచేస్తోంది. దీనిపై అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఇంటి పన్ను వసూళ్లపై దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి - రెంటచింతల : ఇంటి పన్ను బకాయిల వసూలుపై సిబ్బంది దృష్టి పెట్టాలని, లేకుంటే పాలన కుంటుపడుతుందని సిబ్బందిని గురజాల డివిజన్ డీడీవో డి.గబ్రూనాయక్ ఆదేశించారు. ఈ మేరకు కార్యదర్శులతో రెంటచింతలలో గురువారం ఆయన సమావేశమయ్యారు. స్వమిత్వ, కౌశలం, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. కార్యదర్శులు శ్రీకాంత్‌రెడ్డి, వెంకయ్య, నరశింహరాజు పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో జనసేన నాయకులు పర్యటన

ప్రజాశక్తి- తాడేపల్లి : పట్టణంలోని ప్రకాష్ నగర్, 7వ వార్డులో జనసేన పట్టణ అధ్యక్షులు అంబటి తిరుపతిరావు గురువారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో 7 వార్డు అధ్యక్షులు జీలగ కళ్యాణ్, ప్రధాన కార్యదర్శి జీలగ రాజు, మహేంద్ర, మనోజ్, దేవదాస్, సాయి, బాబీ, 18, 19 వార్డుల అధ్యక్షులు ఉయ్యాల సూరిబాబు, కాశిమాల దినేష్ చక్రవర్తి, 6వ వార్డు నాయకులు శివ, చల్లా వెంకటేశ్వర్లు, అక్షయ్ అజయ్ పాల్గొన్నారు.

సోషల్ మీడియాతో జాగ్రత్త..

ప్రజాశక్తి-ముప్పాళ్ల : సైబర్ నేరాలు, సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ పి.అనిల్ కుమార్ సూచించారు. ముప్పాళ్ల జెడ్‌పి పాఠశాలలో విద్యార్థులకు గురువారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ల ద్వారా అపరిచిత వ్యక్తులు మన వ్యక్తిగత సమాచారాన్ని తస్కరించడంతో పాటు బ్యాంకు లావాదేవీలు వివరాలు తీసుకుని నగదును కాజేస్తున్నారని చెప్పారు. అపరిచిత కాల్స్, లోన్ యాప్‌ల ద్వారా బెదిరింపులకు దిగుతున్న సందర్భాలు ఉన్నాయన్నారు. మొబైల్ ఫోన్‌కు వచ్చిన ఓటీపీని చెప్పాలని అపరిచిత వ్యక్తుల నుండి కాల్స్ వస్తే చెప్పొద్దన్నారు. గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. సమస్యలేమైనా ఎదురైతే పోలీసులను సంప్రదించాలని, క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలలు అధిరోహించాలని సూచించారు.

శ్రామిక మహిళల హక్కుల కోసం ఉద్ధృత పోరాటాలు

(మొదటి పేజీ తరువాయి)

సమాన వేతనం ఇవ్వాలని, పని ప్రదేశాల్లో మహిళలకు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా స్కీం వర్కర్లు 4 లక్షల పైగా ఉన్నారని, వీరికి తక్కువ వేతనం ఇస్తూ ప్రభుత్వాలు శ్రమ దోపిడీ చేస్తున్నాయని, పైగా రాష్ట్ర ప్రభుత్వం రాత్రి పూట మహిళలతో పని చేయించకూడదన్న నిబంధనలను తొలగించడం అన్యాయమని అన్నారు. ఇదే జరిగితే మహిళలపై మరింత వేధింపులు పెరిగే అవకాశం ఉందన్నారు. మహిళలను కించపరిచేలా బిజెపి నాయకులు మాట్లాడుతున్నారని, వీటన్నింటికీ వ్యతిరేకంగా మహిళలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సదస్సులో సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి అనురాధ, ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మి, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి ఎవిఎన్ కుమారి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

చున్నీతో కాపాడి.. తాను కుంటలో పడి మృతి

ప్రజాశక్తి - వినుకొండ

మృతురాల మల్లీశ్వరి (ఫైల్)

నీటి కుంటలో పడి యువతి మృతి చెందిన సంఘటన పట్టణంలోని గాయత్రీ నగర్‌లో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికంగా నివాసం ఉండే కోట రాములు, ఎల్లమ్మ దంపతుల కుమార్తె మల్లీశ్వరి (19) తన సోదరి కుమారుడైన చింతకాయల శివతో కలిసి మేకలు కాచుకునేందుకు నగర్ చివర్లో ఉన్న కుంట వద్దకు వెళ్లారు. సోదరి కుమారుడు శివ చేతులు కడుక్కునేందుకు కుంట వద్దకు వెళ్లి శుభ్రం చేసుకుంటుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కుంటలో పడిపోయాడు. శివను రక్షించేందుకు మల్లేశ్వరి చున్ని వేసి గట్టుకు లాగుతుండగా మల్లేశ్వరి ప్రమాదవశాత్తు కుంటలో పడి మునిగిపోయింది. శివ చున్నీ సహాయంతో గట్టుకు చేరుకున్నాడు. చుట్టుపక్కల వారి సహాయంతో మల్లేశ్వరిని గట్టుకు చేర్చారు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఆమెను వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

భారీగా తగ్గిన మిర్చి సాగు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు. పల్నాడు జిల్లాలో మరో 15 వేలు, గుంటూరు జిల్లాలో 10 ఎకరాలు సాగు చేస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది కొన్ని నియోజకవర్గాల్లో మిర్చి సాగు బాగా తగ్గింది. ప్రత్తిపాడు, తాడికొండ, చిలకలూరిపేట, వినుకొండ, నరసరావుపేట నియోజకవర్గాల్లో ఆశించిన స్థాయిలో సాగవ్వలేదు. ప్రత్తిపాడు, తాడికొండ నియోజకవర్గాల్లో గరిష్టంగా 8 వేల ఎకరాల్లోనే సాగు చేశారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో 1200 ఎకరాల్లో మిర్చి సాగు చేస్తారని భావించినా సాగు చేయలేదు.

2019 నుంచి 2024 వరకు మిర్చి ధరలు ఆశ జరకంగా ఉండటంతో రైతులు ఉత్సాహంగా సాగు చేశారు. 2022లో తామర తెగులు తీవ్రంగా ఉండి ఎక్కువగా నష్టం పాలైనా ధరలు ఆశాజనకంగా ఉండటం వల్ల 2023 ,2024 సంవత్సరాల్లో సాగు విస్తీర్ణం తగ్గలేదు. ధరలు కూడా రైతులకు ఆశాజనకంగా లభించాయి. దాదాపు నాలుగేళ్ల పాటు మిర్చి కనీస ధర క్వింటాళ్ రూ.18000, గరిష్ట ధర రూ.27 వేల వరకు ఉంది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు కనీస ధర రూ. 9000, గరిష్ట ధర రూ.14 వేలకు మించలేదు. అంతేకాకుండా గతంలో కంటే పెట్టుబడులు భారీగా పెరిగాయి. ఎకరాకు రూ.రెండున్నర లక్షల వరకు పెట్టుబడి పెడితే ఏడాది కనీస ధర రాలేదు. దీంతో రైతులు తీవ్ర నిరాశ గురయ్యారు. గతేడాది పండిన మిర్చి ఇప్పటి కోల్డ్ స్టోరేజీలలో నిల్వ ఉంది. ప్రస్తుతం కోల్డ్ స్టోరేజీల్లో సుమారు 36 లక్షల బస్తాలు మిర్చి సరుకు నిల్వ ఉంది. ప్రస్తుతం కొన్ని వెరైటీలకు ధరలు పెరిగాయని, అందువల్ల రైతులు కొంత మంది రబీలో మిర్చి సాగుకు సన్నద్ధం అవుతున్నట్టు అధికారులు తెలిపారు. తేజ రకం ఎగుమతి నిలిచిపోవడం వల్ల ఈఏడాది ఈ రకం సాగు బాగా తగ్గింది. 341 రకం వెరైటీకి కొన్ని దేశాలకు డిమాండ్ వచ్చింది. ప్రస్తుతం చైనాలో కూడా మిర్చి సాగు పెరగడం వల్ల ఈ దేశానికి ఎగుమతులు లేవు. వియత్నాం, బంగ్లాదేశ్, ఇండోనేషియా, థాయ్‌లాండ్, సింగపూర్, మలేషియా, శ్రీలంక మొదలగు దేశాలకు ఎగుమతులు ఆర్డర్లున్నా ఎగుమతులు ఆశించిన స్థాయిలో ఉండటం లేదు. పెట్టుబడి ఎక్కువ అయినా మరో పంట వేయడానికి ఆసక్తి చూపని పలువురు రైతులు అనివార్యంగా మిర్చి సాగు మొగ్గుచూపారు. దేశీయ మార్కెట్‌లో ప్రస్తుతం గుంటూరు కేంద్రంగా వివిధ రాష్ట్రాలకు సరుకు కావాలని ఆర్డర్లు రావడం వల్ల క్రమంగా ధరలు పెరుగుతున్నాయి. గత 15 రోజుల కాలంలో క్వింటాళ్‌కు రూ.3 వేల వరకు పెరిగింది. ప్రస్తుతం గరిష్ట ధర రూ.17 వేల వరకు పెరిగింది. దీంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

తుపానుకు దెబ్బతిన్న రోడ్ల పరిశీలన

ప్రజాశక్తి - రెంటచింతల : ఇటీవల తుపాను కారణంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఆర్ అండ్ బీ రహదారులు దెబ్బతిన్నాయని ఆర్ అండ్ బి డీఈ బీవి రమణయ్య చెప్పారు. దెబ్బతిన్న రహదారులను ఏఈ యూసఫ్‌తో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. పాలువాయి జంక్షన్ నుంచి సత్రశాల, తుమ్మకోట, రెంటచింతల నుంచి రెంటాల, మిట్టగుడిపాడు నుంచి సమాధానం పేట వెళ్లే రహదారులను పరిశీలించారు. పాలువాయి, పశర్లపాడు గ్రామాల మధ్యనున్న పిల్లి వాగును పరిశీలించారు. నష్టం వివరాలను సమగ్రంగా అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు.

పాఠశాలల్లో అంగన్వాడీ సెంటర్ల విలీనం వద్దు

(మొదటి పేజీ తరువాయి)

యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటూరు మల్లీశ్వరి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పీడీ ఉమాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ అంశంపై జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల వద్ద శుక్రవారం నిరసన ప్రదర్శన చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రీస్కూల్ బలోపేతానికి ఆరేళ్లలోపు పిల్లలు అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేయాలని అంగన్వాడీ సెంటర్లలోనే ఉండేలా జీవో ఇవ్వాలని, ఈ పిల్లలకూ తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయాలని, యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెనూ ప్రకారం బియ్యం 75 గ్రాములు, పప్పు 15 గ్రామాలు, ఆయిల్ 5 గ్రాములు ఇస్తున్నారని, దీన్ని పెంచాలని అన్నారు. గుడ్లు, పాలు, భోజన ప్రక్రియ మధ్యాహ్నం సమయానికి పూర్తవుతుందని, సాయంత్రం 4 గంటల వరకు ఉండే పిల్లలకు బిస్కెట్లు ఇవ్వాలని కోరారు. నెట్‌వర్క్ సరిగా పని చేయక లబ్ధిదారులకు పోషకాహారం పంపిణీ చేసినా నమోదులో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ముఖ హాజరు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదనపు పనులు అప్పగించొద్దని, ఆన్‌లైన్ వర్క్‌ల భారం తగ్గించాలని కోరారు.

కోకోకోలా కార్మికుల ఆవేదన

(మొదటి పేజీ తరువాయి)

నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని విమర్శించారు. సరైన ఆహారం, శుభ్రమైన వాతావరణం లేకుండా ఎలా పనిచేయగలమని ప్రశ్నించారు. ప్రారంభంలో 250 మంది ఉన్న ఈ యూనిట్‌లో వాలంటరీ రిటైర్మెంట్ ద్వారా వందమందిని తగ్గించడంతో ప్రస్తుతం 150 మంది ఉద్యోగులపై భారీ పని ఒత్తిడి పడిందని, ముగ్గురు చేయాల్సిన పనిని ఇద్దరితో చేయిస్తున్నారని, అదనపు పనులు సైతం మోపుతున్నారని వాపోయారు. ఐటిఐ ఫ్రెషర్లను సరైన శిక్షణ లేకుండానే యంత్రాలపై పనిచేయించడంతో పలువురు గాయపడ్డారని, ఒకరికి కాలు కాలిపోవడం, మరొకరికి వేలి నరాలు తెగిన ఘటనలను యాజమాన్యం బయటకు రానివ్వకుండా దాచిపెడుతోందని తెలిపారు. బ్రిటిష్ పాలన మాదిరిగా ఇక్కడి తీరు మారింది. మానవత్వం లేకుండా ఒత్తిడి పెడుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై తక్షణం చర్యలు తీసుకోవడంతోపాటు ప్రమాదాల్లో క్షతగాత్రులకు పరిహారం చెల్లించాలి డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న శివశంకరరావు

20న ఉండవల్లిలో రైతుసంఘం రాజధాని డివిజన్ మహాసభ

ప్రజాశక్తి- తాడేపల్లి : ఉండవల్లిలో 20న నిర్వహించే ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాజధాని డివిజన్ మహాసభను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు కోరారు. ఈ మేరకు ఉండవల్లి సెంటర్లో రాజధాని రైతు సంఘం సమావేశం దాసరి గణేష్ అధ్యక్షతన గురువారం నిర్వహించగా శివశంకర్‌రావు మాట్లాడుతూ రైతులందరికీ అన్నదాత సుఖీభవ మొత్తం డబ్బులు జమ చేయాలని, గతేడాది కొంతమందికి జమవ్వలేదని, వారికీ ఇప్పుడు జమ చేయాలని కోరారు. తుపాను నష్టపరిహారాన్ని వెంటనే ఇవ్వాలన్నారు. ఉచిత పంటల బీమా పథకాన్ని ప్రభుత్వం సత్వరమే అమలు చేయాలన్నారు. రాజధానికి భూములిచ్చిన రైతులకు కమర్షియల్, రెసిడెన్షియల్ ప్లాట్లు అభివృద్ధి చేసి ఇవ్వాలని కోరారు. రాజధానిలోని గ్రామ కంటకాలు త్వరగా తేల్చాలని, పూలింగ్‌కు ఇవ్వని పొలాల్లో ప్లాట్లు వచ్చిన వారికి సరైన స్థలాల్లో ఇవ్వాలని కోరారు. సమావేశంలో రాజధాని రైతుసంఘ అధ్యక్షులు కొర్రపోలు ఈశ్వర్‌రెడ్డి, నాయకులు షేక్ ఎర్రపీరు, వెంకయ్య, పి.వీరాస్వామి, డి.సాంబశివరావు, బక్కిరెడ్డి, గాంధీ పాల్గొన్నారు.

623 క్వింటాళ్ల పసుపు అమ్మకం

ప్రజాశక్తి - దుగ్గిరాల : స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డులో గురువారం అత్యధికంగా 831 బస్తాల పసుపు అమ్మకాలు జరిగాయి. ఇవి 623.25 క్వింటాళ్లకు సమానం. ఇటీవల కాలంలో వర్షాల కారణంగా అమ్మకాలు తగ్గినా ప్రస్తుతం వాతావరణం పొడిగా ఉండటంతో అమ్మకాలు పెరిగాయి. కనిష్ట ధరలు రూ.11900 గరిష్ట ధరలు రూ.13521 సగటు ధరలు రూ.12,350గా పలికాయి.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),
విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

డిమాండ్ నోటీసు

NOTICE UNDER SECTION 13(2) OF ACT 54 OF 2002
FOR ENFORCEMENT OF SECURITY INTEREST

ఋణగ్రహీత/డైరక్టర్స్/ప్రమోటర్స్: 1. మెస్సర్స్ బాజీ టోబాకోస్, డి.నెం. 7-20, తాడికొండ, అడ్డు రోడ్డు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522001. **2. శ్రీ షేక్ బాజీ,** తండ్రి: మౌలాలీ, డి.నెం. 15-12-207, ఆర్టిసి కాలనీ, గుంటూరు 1వ లైన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001. **3. శ్రీ రవీంద్ర ప్రభుకుమార్,** తండ్రి: భాస్కరరావు, డి.నెం. 7-6-846/38, రాజీవ్ గాంధీ నగర్, 6/4వ లైన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001.

ఫెసిలిటీ రకం	మంజూరు మొత్తం (రూ.)	NPA తేది. 30.09.2025 నాటికి బకాయి మొత్తం
000915010000001	Rs. 50,00,000/-	Rs. 71,88,243.89

గౌరవనీయులైన సర్/మేడమ్,
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13 (2) తో కలిపి సెక్షన్ 13(3) క్రింద **ది. 05-11-2025**వ తేదీన అధీకృత అధికారి మీకు చెందిన లోన్ ఖాతా/ల లోని బకాయిలను తిరిగి చెల్లించమని మీరు చివరిగా తెలిపిన చిరునామాకు నోటీసును అందిచలేకపోయాము. కాబట్టి చెప్పబడిన డిమాండ్ నోటీసులోని విషయాలను ఈ వార్తా పత్రికలో ప్రచురిస్తున్నాము. మీరు పొందిన క్రెడిట్ సౌకర్యాలు / ఋణ సౌకర్యాలను **ది. 07-12-2022**న నిరర్థక ఆస్తి (**NPA**) గా పరిగణిస్తున్నాము. మీరు ఋణాన్ని పొందినప్పుడు ఋణపత్రాలను అమలు చేసి బ్యాంక్‌కు అనుకూలంగా భద్రతా ఆస్తిని సృష్టించారు. క్రెడిట్ సౌకర్యాలు మరియు సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు ఈ క్రింద విధంగా ఉన్నాయి. క్రెడిట్ సౌకర్యాలు **ది.30.09.2025** నాటికి బకాయి మొత్తం **రూ. 71,88,243.89** (అక్షరాలా డెబ్బై ఒక్క లక్షల ఎనభై ఎనిమిది వేల రెండు వందల నలభై మూడు రూపాయల ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే).

దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా:
గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్, అమరావతి సబ్ జిల్లా, అమరావతి మండలం మరియు గ్రామంలో డి.నెం. 134/1సి లో ఎకరా 0.41 సెంట్లు, డి.నెం. 134/1బి లో ఎకరా 0.93 సెంట్లు, డి.నెం. 135/బి లో ఎకరా 0.69 సెంట్లు, డి.నెం. 135/సి లో ఎకరా 0.73 సెంట్ల భూమి పై అన్ని డి. నెంబర్లు కలిపి ఒకే భూభాగముగా మొత్తం ఎకరా 3.76 సెంట్లు, ఈ భూమిలో 168.56 చదరపు గజాల స్థలం, డోర్ నెం. 7-6/1/2, అసెస్‌మెంట్ నెం. 1175, శ్రీ రవీంద్ర ప్రభు కుమార్ గారి పేరున నమోదు చేయబడి ఉన్నది. **హద్దులు: తూర్పు:** తాడిబోయిన వెంకటేశ్వరరావు గారికి చెందిన ఆస్తి-41.0 అడుగులు, **దక్షిణం:** 7 1/2 అడుగుల వెడల్పు ఉమ్మడి మార్గం-37.0 అడుగులు, **పడమర:** అమరావతి నుండి గుంటూరు మెయిన్ రోడ్డు-37.0 అడుగులు, **ఉత్తరం:** జోరిగె యోగేశ్వరరావు గారికి చెందిన ఆస్తి-37.0 అడుగులు.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) ప్రకారం పైన పేర్కొన్న **రూ. 71,88,243.89** (అక్షరాలా డెబ్బై ఒక్క లక్షల ఎనభై ఎనిమిది వేల రెండు వందల నలభై మూడు రూపాయల ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే). మొత్తాన్ని భవిష్యత్తు వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించవలసి ఉంటుంది. మీరు దానిని పాటించడంలో విఫలమైతే, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద ఉన్న అన్ని లేదా ఏవైనా హక్కులను వినియోగించుకోవడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ అయినటువంటి మేము అర్హులము. చట్టంలోని సెక్షన్ 13 (13) ప్రకారం, నోటీసు అందిన తేదీ నుండి మీరు పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు బ్యాంక్ ముందస్తు అనుమతి లేకుండా బదిలీ చేయకూడదు. సెక్యూర్డ్ ఆస్తులను అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను దయచేసి గమనించగలరు.

గమనిక: 28.12.2022 తేదీన సెక్షన్ 13(2) క్రింద SARFAESI Act 2002 ప్రకారం జారీ చేయబడిన మునుపటి డిమాండ్ నోటీసు రద్దు చేయబడినది.

తేది: 05.11.2025 **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

రాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం కండి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని నిర్మాణంలో భాగంగా రూ. 52 వేల కోట్ల సిఆర్‌డిఎ పనులు ప్రారంభించిందని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ తెలిపారు. రాజధాని నిర్మాణంలో అందరూ భాగస్వాములు అవ్వాలని కోరారు. గురువారం జిల్లా టిడిపి కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ అధ్యక్షతన తాడికొండ నియోజకవర్గంలోని మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. తెనాలి శ్రావణ్ కుమార్ తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఎగురవేసి అనంతరం కమిటీల సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మండల, క్లస్టర్,యూనిట్, గ్రామ, మరియు బూత్ కమిటీల సభ్యులకు అభినందనలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ సంస్థాగతంగా ఎంతో బలమైన పార్టీ.. కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలమని అన్నారు. గ్రామ స్థాయి వరకు తెలుగుదేశం పార్టీ నాయకులు కష్టపడి పనిచేయడం వల్లే అధికారంలోకి వచ్చామన్నారు. నియోజవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందరికి అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. పదవులు పొందిన ప్రతి ఒక్కరు కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలను ప్రతి కుటుంబానికి చేరవేయా లని సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కారం దిశగా కషి చేయాలని ఆయన కోరారు. ఎన్నికల పరిశీలకులు దాసరి రాజా మాష్టారు, ఒంకార్, పార్టీ నాయకులు కంచర్ల శివ రామయ్య, నూతలపాటి రామారావు, యడ్లపల్లి సాంబశివరావు, దనేకుల సుబ్బారావు, గుంటుపల్లి మధుసూదనరావు, నార్నె శ్రీనివాసరావు, మండవ నరసింహారావు, మల్లిపెద్ది రమేష్, అబ్దుల్ గని, షేక్ జానీ బేగం పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ గుంటూరు 1వ అదనపు జిల్లాజడ్జి గారి కోర్టులో

ఐ.ఎ. 167/2025 ఇన్ ఓ.యస్.నెం. 477/2015

బిట్వీన్ :
నల్లన లక్ష్మి అహల్య ....పిటీషనరు
ఎదిరి
ది స్టేట్ ఆఫ్ డిస్ట్రిక్ట్ కలెక్టర్ రిప్రజెంటెడ్ బై డిస్ట్రిక్ట్ కలెక్టర్, గుంటూరు (మరియు 35 ఇతరులు) .... రెస్పాండెంట్లు

నోటీసు టు :
33) యంగలశెట్టి విజయలక్ష్మి, భర్త : లేటు లక్ష్మయ్య,
34) వడ్డూరి రాధిక, భర్త: నరేంద్ర అరుణ్‌కుమార్
35) కియార్ బిందు మాధవి, భర్త : థామస్
36) నర్రా సాయి సౌమ్య, భర్త : అరుణ్‌కుమార్
అడ్రస్ :డోర్ నెం. 7/బి, 7వ లైన్, పుట్టా వారివీధి, ఓల్డ్ గుంటూరు, గుంటూరు.

యీ నెంబరు దావాలోని పై నెంబరు గల వారసుల పిటీషన్‌లోని రెస్పాండెంట్స్ 33 టు 36లు అయిన మీకు పై కోర్టువారి నుండి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను అదే అడ్రస్సులో వుంటూ నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున సదరు దావాలోని పిటీషన్‌లోని రెస్పాండెంట్స్ 33 టు 36ల యొక్క నోటీసులను పేపరు ప్రకటన ద్వారా తెలియపరచ గలందులకు వాయిదాను ది. 17-11-2025నకు వాయిదా వేసినారు. కావున సదరు నాడు అనగా ది. 17-11-2025వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరయి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానం చేయదురని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదాతేది : 17-11-2025
గుంటూరు.

కె.అంకినీడు ప్రసాద్,
పిటీషనర్ తరపు అడ్వకేటు.

IN THE COURT OF THE A.P. CO-OPERATIVE TRIBUNAL AT VIJAYAWADA
O.P. NO. 79/2025

Between :
The Kakateeya Mutually Aided Thrift and Credit Co-Operative Society Limited, Regd No. AMC/GNT/DCO/2001/532, Rep. by its Authorised Person, Kothapet, Tenali, Guntur District ..... Petitioner

AND

Jannakuti Neelambram, S/o Narasimha Rao, D.No. 5-22-35, Nehru Road, Ita Nagar, Tenali, Guntur District - 522201 .... Respondent

పై నెంబరు గల ఓ.పి.లో పిటీషనరు అయినటువంటి సొసైటీ వారు రెస్పాండెంటు అయినటువంటి మీపై రావలసిన బాకీ నిమిత్తం సదరు పై కోర్టులో ఓ.పి. వేసివున్నారు. సదరు శ్రీ కోర్టువారు ఎన్ని సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషన్‌కు ఉత్తర్వులు జారీ చేసివున్నారు. కావున మీరు ది. 28-11-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారు ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొన గలరు. లేనిచో పై నెంబరు గల పిటీషన్‌ను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదా : 28-11-2025

M. Parameswara Rao, B.Com., LL.B.,
Advocate,
D.No. 31-15-11, Katurivari Street,
Machavaram Down, Vijayawada-520 004.
Cell : 9390606066

నోటీసు

IN THE COURT OF THE ADDL.CIVIL JUDGE(SENIOR DIVISION): NARASARAOPET
H.M.O.P.No.84/2025

Between:
Bellagubbala @Kancherla Sunitha ... Petitioner

And

Bellagubbala Vinay Kumar ...Respondent

To,
Bellagubbala Vinay Kumar,S/o. Siva Nageswara Rao, R/o.Door No.4-8-317, 5th lane, Naidupeta, Koretapadu, Chadramoulinagar, Guntar town, Dist.

పై నెంబరు కేసులో పిటీషనరు, రెస్పాండెంటుతో జరిగిన వివాహంను రద్దు పరచమని కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషనులో రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచు న్నందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది.26-11-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:26-11-2025

P.V.Siva Kumar, M.Harish Kumar,
Advocates for Petitioner,
D.No.4-8-330/1,Sakethapuram,
Rajaka Ramalayam street,
Amaravati Road, Guntur-522007,
Cell:7993564179, 9000727483

ఇంటిపేరు మార్పు

నేను ఇంటూరి ఝాన్సి రాణి, W/o ఇంటూరి వెంకట నాగ విజయ్ బాబు, D/o బ్రహ్మయ్య చౌదరి పరిటాల, నివాసం డోర్ నెం. G-38, C-బ్లాక్, పూజిత్ వాటర్ ఫ్రంట్, మహేంద్ర ఎన్‌క్లేవ్ వెనుక, తాడేపల్లి, గుంటూరు జిల్లా.

ప్రస్తుతం నా యొక్క పాస్‌పోర్టులో నాపేరు ఇంటూరి ఝాన్సి రాణి గా నమోదు కాబడినది. ఇప్పుడు ఇంటి పేరు మార్పుచేయగా **పరిటాల ఝాన్సిరాణి,** W/o **ఇంటూరి వెంకట నాగ విజయ్ బాబు,** D/o బ్రహ్మయ్య చౌదరి పరిటాల **(PARITALA JHANSIRANI, W/o INTURI VENKATA NAGA VIJAY BABU, D/o BRAMHAIAH CHOWDARY PARITALA)** గా మార్పు చేయట జరుగుతుంది. నేటి నుండి నాపేరు **పరిటాల ఝాన్సిరాణి**గా పిలవబడును.

CHANGE OF NAME

I, **YERUVA DAMODAR REDDY** (Old name), S/o **YERUVA GALIREDDY** resident at H.No. 4-34, Angalur Village, Ipur Mandal, Guntur District - 522658, Andhra Pradesh, India.
I have Changed my name as
YERUVA DHAMODHAR REDDY
(New Name) S/o **YERUVA GALIREDDY,**
Hereafter my name is known as
YERUVA DHAMODHAR REDDY
(New Name) S/o **YERUVA GALIREDDY.**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు:
ఋణగ్రహీత/లు: 1. మెస్సర్స్ బాలాజీ కాటన్ అగ్రోస్, యజమాని: శ్రీ బండ్ల వెంకటేశ్వరరావు, తండ్రి: నాగేశ్వర రావు, ఫ్లాట్ నెం. 10, యోగేష్ ఎస్టేట్స్, 5వ లైన్, చంద్రమౌళి నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **2. మెస్సర్స్ బాలాజీ కాటన్ అగ్రోస్,** కేరాఫ్ జయ కాటన్ ప్రెసింగ్ ఫ్యాక్టరీ, డి.నెం. 8-187, ఏటుకూరు రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్. **3. శ్రీ బండ్ల వెంకటేశ్వర రావు,** తండ్రి: నాగేశ్వర రావు, ఫ్లాట్ నెం. 10, యోగేష్ ఎస్టేట్స్, 5వ లైన్, చంద్రమౌళి నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **హామీదారులు: 1. శ్రీమతి ఆలపాటి లక్ష్మి సంయుక్త,** భర్త: రవి కుమార్, డి.నెం. 2-1-64, రామాలయం సమీపంలో, స్థంభాలగరువు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్. **2. శ్రీమతి బండ్ల రాధిక,** భర్త: వెంకటేశ్వరరావు, ఫ్లాట్ నెం. 10, యోగేష్ ఎస్టేట్స్, 5వ లైన్, చంద్రమౌళి నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **3. శ్రీ ఆలపాటి గోపాలకృష్ణ,** తండ్రి: నాగేశ్వరరావు, డి.నెం. 2-1-64, రామాలయం సమీపంలో, స్థంభాలగరువు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్. **4. శ్రీ మంచికలపూడి శ్రీనివాసరావు,** తండ్రి: నరసింహరావు, ఫ్లాట్ నెం. 6, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్స్, 5వ అంతస్తు, రాజేంద్రనగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **5. శ్రీ ఆలపాటి రవికుమార్,** తండ్రి: నాగేశ్వరరావు, డి.నెం. 2-1-64, రామాలయం సమీపంలో, స్థంభాలగరువు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్. **6. శ్రీమతి మంచికలపూడి రజని,** భర్త: శ్రీనివాసరావు, ఫ్లాట్ నెం. 9, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్స్, 5వ అంతస్తు, రాజేంద్రనగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మెస్సర్స్ బాలాజీ కాటన్ అగ్రోస్ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),** సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద **ది. 25.07.2025** తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ద్వారా అందులో పేర్కొన్న సమయంలోగా బకాయిలు చెల్లించాలని మిమ్మల్ని కోరడమైనది. మీరు ఆ నోటీసులో నిర్దేశించిన గడువులోగా దాన్ని పాటించడంలో విఫలం అయినందున అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6 / 8తో కలిపి **ది. 17-10-2025**న సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఈ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, మీరు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకి ముందే బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ చేసిన వ్యయాలతో సహా చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) లో పేర్కొన్నట్లుగా మీరు మీ ఆస్తిని విముక్తి చేసుకోవచ్చు.

షెడ్యూల్ ఆస్తి

ఆస్తి నెం. 1: ఏపి, గుంటూరు జిల్లా, స్తంభాలగరువు నుండి తురకపాలెం రోడ్డు, చైతన్య కాలేజ్ హాస్టల్ భవనం దగ్గర, పెదపలకలూరు, ఆర్.ఎస్. నెం. 371/సి మరియు 367/బి3లో ఉన్న ఎకరా 1.79 సెంట్ల నివాస భూమి శ్రీమతి ఆలపాటి లక్ష్మి సంయుక్త, భర్త: రవి కుమార్ గారి పేరున కలదు. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 1470/2003, తేది 31.03.2003). **ఆస్తి యొక్క హద్దులు: తూర్పు:** 60 అడుగుల వెడల్పు ప్రభుత్వ డొంక, **పడమర:** మన్నవ భారతమ్మ గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** ఆక్రమణలో ఉన్న పాత రైల్వే లైన్, **దక్షిణం:** ఆలపాటి మోహిని దేవి గారికి చెందిన ఆస్తి.

ఆస్తి నెం. 2: ఏపి, గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలం, పెరేచర్ల గ్రామం మరియు గ్రామ పంచాయతీ, అభినందన ప్లాట్స్ ప్రక్కన, సోలార్ ప్లాంట్ సమీపంలో, కొమ్మలపాటి శ్రీధర్ వెంచర్‌లో ఆర్.ఎస్. నెం. 642/ఎఫ్, 653లో ఉన్న ఎకరా 6.19 సెంట్ల ఖాళీ భూమి శ్రీ ఆలపాటి గోపాల కృష్ణ, తండ్రి: నాగేశ్వర రావు & శ్రీ ఆలపాటి రవి కుమార్, తండ్రి: నాగేశ్వర రావు గార్ల పేరున కలదు. (రిజిస్టర్డ్ వీలునామా డాక్యుమెంట్ నెం. 65/2002, తేది 12.09.2002). **ఐటమ్ నెం.2ఏ:** (రిజిస్టర్డ్ వీలునామా డాక్యుమెంట్ నెం. 65/2002, తేది 12.09.2002, ఆర్.ఎస్. నెం. 642/ఎఫ్‌లో ఉన్న హద్దులు): **తూర్పు:** సుంకర నరసింహం మరియు ఇతరుల ఆస్తి, **పడమర:** కనిగుల్వాల జోషి చంద్రనాథ్ మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** గోగినేని లక్ష్మి కాంతమ్మ గారి ఆస్తి, **దక్షిణం:** పోరంబోకు ఆస్తి, విస్తీర్ణం: ఎకరా 5.05 సెంట్లు. **ఐటమ్ నెం.2బి:** (రిజిస్టర్డ్ వీలునామా డాక్యుమెంట్ నెం. 65/2002, తేది 12.09.2002, ఆర్.ఎస్. నెం. 653లో ఉన్న హద్దులు): **తూర్పు:** వాగు, **పడమర:** వాగు, **ఉత్తరం:** కమ్మెల సాంబశివ రావు మరియు ఇతరుల ఆస్తి, **దక్షిణం:** వాగు, విస్తీర్ణం: ఎకరా 1.14 సెంట్లు.

తేది: 07-11-2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు:
ఋణగ్రహీతలు: 1ఎ) శ్రీ బండ్ల వెంకటేశ్వర రావు, తండ్రి: నాగేశ్వర రావు, ఆర్.ఎస్ నెం. 7/సి, డోర్ నెం. 5-90-57, ఫ్లాట్ నెం. 03, ఫ్లాట్ నెం. 10, నాల్గవ అంతస్తు, యోగేష్ ఎస్టేట్, 5/3, చంద్రమౌళి నగర్, గుంటూరు, ఏ.పి-522006. **1బి) శ్రీమతి బండ్ల రాధిక,** భర్త: వెంకటేశ్వర రావు, ఆర్.ఎస్ నెం. 7/సి, డోర్ నెం. 5-90-57, ఫ్లాట్ నెం. 03, ఫ్లాట్ నెం. 10, నాల్గవ అంతస్తు, యోగేష్ ఎస్టేట్, 5/3, చంద్రమౌళి నగర్, గుంటూరు, ఏ.పి-522006. **సహ-ఋణగ్రహీత/హామీదారు: 2(ఎ) శ్రీ మంచి కలపూడి శ్రీనివాస రావు,** తండ్రి: నరసింహ రావు, ఫ్లాట్ నెం. 6, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్స్, 5వ అంతస్తు, రాజేంద్ర నగర్, గుంటూరు, ఏ.పి.-522006.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ బండ్ల వెంకటేశ్వర రావు & శ్రీమతి బండ్ల రాధిక కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),** సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద **ది. 25.07.2025** తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ద్వారా అందులో పేర్కొన్న సమయంలోగా బకాయిలు చెల్లించాలని మిమ్మల్ని కోరడమైనది. మీరు ఆ నోటీసులో నిర్దేశించిన గడువులోగా దాన్ని పాటించడంలో విఫలం అయినందున అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6 / 8తో కలిపి **ది. 17-10-2025**న సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఈ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, మీరు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకి ముందే బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ చేసిన వ్యయాలతో సహా చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) లో పేర్కొన్నట్లుగా మీరు మీ ఆస్తిని విముక్తి చేసుకోవచ్చు.

షెడ్యూల్ ఆస్తి

షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా, గుంటూరు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గుంటూరు సిటీ, 5/3, చంద్రమౌళి నగర్, డి.నెం. 7/సి, గుంటూరుకు చెందిన ప్లాట్ నెం. 3, మున్సిపల్ డి.నెం. 5-90-57 మరియు పాత అసెస్‌మెంట్ నెం. 5082, కొత్త అసెస్‌మెంట్ నెం. 20232లో గల ఎకరా 5.87 సెంట్ల విస్తీర్ణం నుండి ఎకరా 3.07 1/2 సెంట్లు విస్తీర్ణంలోని "యోగేష్ ఎస్టేట్"కు హద్దులు: **తూర్పు:** బోడపాటి అరుణ గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** 40 అడుగుల వెడల్పు గల మున్సిపల్ రోడ్డు, **పడమర:** మిట్టపల్లి రమేష్ గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** బోయపాటి ఆంజనేయులు గారికి చెందిన ఆస్తి. ఈ హద్దుల లోపల గ్రౌండ్‌లో కొలతల ప్రకారం 896.00 చదరపు గజాల విస్తీర్ణంలోని స్థలము మరియు సాధారణ మరియు ఉమ్మడి హక్కులు, సులభ హక్కులు, అనుబంధాలు మొదలైనవాటితో సహా.

షెడ్యూల్-బి: మొత్తం 896.00 చదరపు గజాల స్థలంలో అవిభక్త, అనిర్దిష్టమైన మరియు కనబడని వాటా 89.6 చదరపు గజాల స్థలం యొక్క భాగం మరియు "యోగేష్ ఎస్టేట్" యొక్క నాలుగవ అంతస్తులో అంటే స్టిల్ట్, గ్రౌండ్, మొదటి, రెండవ మరియు మూడవ అంతస్తుల పైన ఉన్న ఫ్లాట్ నెం. 10 మూడు బెడ్ రూములు కలిగినది, గోడలతో సహా 2000.00 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, మరియు సుమారు 500.00 చదరపు అడుగుల ఒక్క కార్ పార్కింగ్ ఏరియా, కామన్ ఏరియాలతో సహా, పైన పేర్కొన్న స్థల భాగానికి మొత్తం నిర్మాణంలో నిర్మించబడింది. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 14278/2014, తేది 25.1.2024). **హద్దులు: తూర్పు:** గ్రౌండ్‌లో ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** గ్రౌండ్‌లో ఖాళీ ప్రదేశం, **పడమర:** కామన్ మెట్లు, కామన్ కారిడార్, కామన్ లిఫ్ట్, **ఉత్తరం:** గ్రౌండ్‌లో ఖాళీ ప్రదేశం.

తేది: 07-11-2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),
విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

డిమాండ్ నోటీసు
NOTICE UNDER SECTION 13(2) OF ACT 54 OF 2002
FOR ENFORCEMENT OF SECURITY INTEREST

ఋణగ్రహీత/డైరక్టర్స్/ప్రమోటర్స్: 1. మెస్సర్స్ సాయి ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమాని: ఆలూరి వెంకటేశ్వర్లు, డి.నెం. 27-12-48, రాజీవ్ గాంధీ నగర్, 6వ లైన్, లూర్ధ్ హై స్కూల్ సమీపంలో, గుంటూరు జిల్లా-522020. **2. శ్రీ ఆలూరి వెంకటేశ్వర్లు, తండ్రి: ఎ. శ్రీరామయ్య,** డి.నెం. 17-1-66/1, అమరావతి, గుంటూరు జిల్లా-522020. **కో-ఆబ్లిగెంట్/హామీదారు: శ్రీ బడికట్ల పూర్ణచంద్రరావు,** తండ్రి: బి. కోటేశ్వరరావు, డి.నెం. 1-16/1, పూజారి బజార్, అమరావతి, గుంటూరు జిల్లా-522020.

ఫెసిలిటీ రకం	మంజూరు మొత్తం (రూ.)	NPA తేది. 30.09.2025 నాటికి బకాయి మొత్తం
000913100072590	Rs. 50,00,000/-	Rs. 75,64,953.46
000930100195217	Rs. 10,00,000/-	Rs. 7,41,074.20

గౌరవనీయులైన సర్/మేడమ్,
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13 (2) తో కలిపి సెక్షన్ 13(3) క్రింద **ది. 06-11-2025**వ తేదీన అధీకృత అధికారి మీకు చెందిన లోన్ ఖాతా/ల లోని బకాయిలను తిరిగి చెల్లించమని మీరు చివరిగా తెలిపిన చిరునామాకు నోటీసును అందిచలేకపోయాము. కాబట్టి చెప్పబడిన డిమాండ్ నోటీసులోని విషయాలను ఈ వార్తా పత్రికలో ప్రచురిస్తున్నాము. మీరు పొందిన క్రెడిట్ సౌకర్యాలు / ఋణ సౌకర్యాలను **ది. 07-12-2022**న నిరర్ధక ఆస్తి **(NPA)** గా పరిగణిస్తున్నాము. మీరు ఋణాన్ని పొందినప్పుడు ఋణపత్రాలను అమలు చేసి బ్యాంక్‌కు అనుకూలంగా భద్రతా ఆస్తిని సృష్టించారు. క్రెడిట్ సౌకర్యాలు మరియు సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు ఈ క్రింద విధంగా ఉన్నాయి. క్రెడిట్ సౌకర్యాలు **ది.30.09.2025** నాటికి బకాయి మొత్తం **రూ. 83,06,027.66** (అక్షరాలా ఎనభై మూడు లక్షల ఆరు వేల ఇరవై ఏడు రూపాయల అరవై ఆరు పైసలు మాత్రమే).

దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా:

గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, టౌన్ సర్వే నిర్వహించబడలేదు. గుంటూరు గ్రామం డి. నెం. 395/బిలో ఎకరా 0.93 సెంట్లు మరియు డి.నెం. 395/ఈ లో మొత్తం ఎకరా 1.05 సెంట్లు, అందులో పడమర భాగంలో ఎకరా 0.59 సెంట్లు విస్తీర్ణం ఉండగా, పై రెండు డోర్ నెంబర్లను కలిపి మొత్తం ఒకే భూభాగం ఎకరా 1.52 సెంట్లు. ఈ సర్వే నెంబర్లు నగర ప్రణాళికాధికారి, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ వారు TSA No 169745/2018-19/G3, FLR No. 292/2019, తేదీ 25.04.2019 ప్రకారం రీ-సర్వే చేయబడినవి. వైడ్ రీ-సర్వే నెం. 395/సి3లో 160 చదరపు గజాల విస్తీర్ణంలో స్థలం, వార్డు నెం. 22, డోర్ నెం. 27-12-48, అసెస్‌మెంట్ నెం. 3425 కలిగి ఉన్న ఆర్‌సిసి ఇల్లు శ్రీ ఆలూరి వెంకటేశ్వర్లు గారి పేరున నమోదు చేయబడినది. **హద్దులు: తూర్పు:** తీయాగుర వీరారెడ్డి గారికి చెందిన ఇల్లు-51 అడుగులు, **దక్షిణం:** 24 అడుగుల వెడల్పు రోడ్డు - 29.0 అడుగులు, **పడమర:** రోడ్డు-51.0 అడుగులు, **ఉత్తరం:** తీయాగుర వీరారెడ్డి గారికి చెందిన స్థలం-27.6 అడుగులు. పై హద్దులలో మొత్తం 160 చదరపు గజాల స్థలం మరియు ఆర్‌సిసి ఇల్లు.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) ప్రకారం పైన పేర్కొన్న **రూ. 83,06,027.66** (అక్షరాలా ఎనభై మూడు లక్షల ఆరు వేల ఇరవై ఏడు రూపాయల అరవై ఆరు పైసలు మాత్రమే) మొత్తాన్ని భవిష్యత్తు వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించవలసి ఉంటుంది. మీరు దానిని పాటించడంలో విఫలమైతే, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద ఉన్న అన్ని లేదా ఏవైనా హక్కులను వినియోగించుకోవడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ అయినటువంటి మేము అర్హులము. చట్టంలోని సెక్షన్ 13 (13) ప్రకారం, నోటీసు అందిన తేదీ నుండి మీరు పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు బ్యాంక్ ముందస్తు అనుమతి లేకుండా బదిలీ చేయకూడదు. సెక్యూర్డ్ ఆస్తులను అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను దయచేసి గమనించగలరు.

గమనిక: 17.12.2022 తేదీన సెక్షన్ 13(2) క్రింద SARFAESI Act 2002 ప్రకారం జారీ చేయబడిన మునుపటి డిమాండ్ నోటీసు రద్దు చేయబడినది.

తేది: 06.11.2025 **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

రేపటి నుండి బాలికల కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - వినుకొండ

పాఠశాల క్రీడల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 15, 16, 17 తేదీల్లో 69వ అంతర్ జిల్లాల బాలికల కబడ్డీ పోటీలు నిర్వహిస్తామని పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ ఎస్.సురేష్ కుమార్ గురువారం తెలిపారు. ఈ పోటీలలో 13 జిల్లాల నుంచి 26 జట్లు పాల్గొంటాయని, ప్రతిభ చూపిన క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసి హర్యానాలో జరిగే జాతీయ పోటీలకు ఎంపిక చేస్తామని చెప్పారు. ఈ మేరకు ఏర్పాట్లను త్రిపురాపురం డీసీ చైర్మన్ గంగినేని రాఘవరావు, నరసరావుపేట డివిజనల్ ఎస్‌జిఎఫ్ కో-ఆర్డినేటర్ వైవి చిరంజీవిరావు, వినుకొండ పిఇటిల సంఘం అధ్యక్షులు ఎ.బాజు, కార్యదర్శి జి.వీరాంజనేయులు, ఇతర పిఇటిలు పర్యవేక్షించారు.

చంద్రవంకలో మొసలి

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణం మధ్య గుండా ప్రవహించే చంద్రవంక వాగులో గురువారం మొసలి కనపించటంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. రామా టాకీస్ థియేటర్ ఎదురుగా చంద్రవంక వైపు వెళ్లే రోడ్డు పై భాగంలో ఒడున మొసలి కనిపించగా అటవీశాఖ అధికారులకు స్థానికులు సమాచారం ఇచ్చారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విజయలక్ష్మి అధికారి వెంకయ్య, సిబ్బందితో కలిసి వెళ్లి ఆ ప్రాంతాల్లో మొసలి కోసం సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. మొసలిని పట్టుకోవటానికి ట్రాప్‌లు ఏర్పాటు చేశారు. పిల్లలు పెద్దలు ఆ ప్రాంతం వైపు వెళ్లకుండా హెచ్చరిక బోర్డులు పెడుతున్నట్లు తెలిపారు.

గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - యడ్లపాడు

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రమైన యడ్లపాడులోని గ్రంథాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని గ్రంథపాలకులు సిహెచ్.అంజమ్మ తెలిపారు. వారం రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలపై పాఠకులతో కలిసి పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించిన ఆమె మాట్లాడుతూ 14న బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమకారుల స్మరించుకోవడం, 17న కవి సమ్మేళనం, 18న చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్, 19న మహిళా దినోత్సవం, 20న బహుమతి ప్రదానోత్సవం, ముగింపు వేడుకలు ఉంటాయని, అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎస్టీ గురుకులాన్ని ఏళ్ల తరబడి పీడిస్తున్న సమస్యలు

- సరిగా అందని పుస్తకాలు, దుస్తులు
- అధ్వానంగా మరుగుదొడ్లు
- మూడేళ్లుగా పనిచేయని ఆర్వోప్లాంట్
- నూతన భవనం మంజూరైనా మొదలవ్వని పనులు

మరుగుదొడ్ల దుస్థితి

పనిచేయని ఆర్వోప్లాంట్

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక పురుషోత్తమపట్నంలోని ఎస్టీ గురుకుల పాఠశాలను ఏళ్ల తరబడి సమస్యలు పీడిస్తున్నాయి. పల్నాడు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి చదువుకుంటున్న ఇక్కడి విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు తదితర విద్యాసామగ్రితోపాటు సరైన యూనిఫాం కూడా లేదు. 6, 7 తరగతుల వారికి ఏడాదికి 18 నోట్స్ పుస్తకాలు, 8, 9, 10 తరగతుల వారికి 24 నోట్స్ పుస్తకాలు చొప్పున అవసరమవుతాయి. సర్వేపల్లి రాధాకృష్ణ మిషన్ ద్వారా 6, 7 తరగతుల వారికి 8 నోట్ పుస్తకాలు, 8వ తరగతి వారికి 10 నోట్‌పుస్తకాలు, 9వ తరగతి వారికి 11 పుస్తకాలు, 10వ తరగతి వారికి 12 పుస్తకాలు ఇస్తున్నారు. మిగతా వాటిని గిరిజన సంక్షేమ సొసైటీ ద్వారా ఇవ్వాల్సి ఉన్నా సరిగా అందడం లేదు. పాఠ్యపుస్తకాల పరిస్థితీ ఇంతే. దీంతో విద్యార్థుల చదువు కుంటుపడుతోంది. ప్రతి సంవత్సరం ఒక్కో విద్యార్థికి మూడు జతల యూనిఫాంతోపాటు ఒక జత తెలుపు రంగు దుస్తులు ఇవ్వాల్సి ఉన్నా అవికూడా సరిగా అందడం లేదని హెచ్‌ఎం చెబుతున్నారు. ఉపాధ్యాయుల సమస్యను ఇటీవల డీఎస్సీ ద్వారా అధిగమించినా ఇప్పటికీ పిఇటి, క్రాఫ్ట్ ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ కాలేదు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో మండల పరిధిలోని కమ్మవారిపాలెం వద్ద రెండున్నర ఎకరాల్లో రూ.4.36 కోట్లతో నూతన భవన నిర్మాణం మంజూరైనా పనులు చేపట్టలేదు.

హాస్టల్‌ను ప్రధానంగా మరుగుదొడ్ల సమస్య వేధిస్తోంది. శిథిలావస్థకు చేరిన వాటిని ప్రజాప్రతినిధులు గతంలో పరిశీలించినా చర్యలేమీ చేపట్టలేదు. ఆర్వో ప్లాంట్ మూడేళ్లుగా పని చేయడం లేదు. దీంతో ఉప్పునీటిని వాడుకుంటూ తాగడానికి మాత్రం బయట నుండి వాటర్ క్యాన్లు తెప్పించుకుంటున్నారు. ఈ సమస్యలతోపాటు దుప్పట్లు, బెడ్‌షీట్లు అందించాలని, సాయంత్రం వేళ ట్యూషన్ చెప్పడానికి ట్యూటర్‌ను నియమించాలని విద్యార్థులు కోరుతున్నారు.

సామూహిక ఎలుకల నివారణ చేపట్టండి : జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

ఎలుకల మందు పంపిణీలో జీవీ ఆంజనేయులు

సామూహిక ఎలుకల నివారణ చేపట్టి పంటలను కాపాడుకోవాలని రైతులను ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కోరారు. శావల్యాపురం మండలం బొందిలపాలెం గ్రామంలో గురువారం వ్యవసాయ శాఖ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన రైతులకు ఎలుకల నిర్మూలన మందులు ఉచితంగా అందించి మాట్లాడారు. రైతులకు పంట రుణాలు, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు సకాలంలో అందిస్తూ రైతు సంక్షేమ లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రైతులు ఆర్థిక ప్రగతి సాధించేందుకు 90 శాతం రాయితీపై డ్రిప్ ఇరిగేషన్, మైక్రో న్యూ ట్రేడ్లు, వ్యవసాయ పరికరాలు అందించడమే కాక, ఆధునిక వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. రైతులు వరి పంటతో పాటు సాగునీరు పుష్కలంగా ఉన్న మెరక ప్రాంతాల్లో ఉద్యాన పంటలైన పండ్లు, కూరగాయలు సాగు చేయాలని సూచించారు. నియోజకవర్గంలో ఈ ఏడాది 25 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగుకు రైతులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రతి ఇంటిపై (సూర్యఘర్) సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసుకోవాలని, దీనివల్ల విద్యుత్ ఖర్చు ఆదావుతుందని, పర్యావరణానికి మేలని, మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు అమ్మడం ద్వారా డబ్బు సంపాదించవచ్చని వివరించారు. సోలార్ ప్యానల్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అమ్మకం కోసం వచ్చిన పత్తిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, జెసి

అడిగొప్పులలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - దుర్గి : మండల పరిధిలోని అడిగొప్పుల శ్రీ లక్ష్మీనరసింహ జిన్నింగ్ మిల్లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే తో కలిసి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం ప్రారంభించారు. కనీస మద్దతు ధర, పత్తి నాణ్యత వివరాలు తెలిపే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇదిలా ఉండగా మండల కేంద్రమైన దుర్గిలోని శ్రీ సత్య సాయి కళ్యాణ మండప ప్రాంగణంలో భగవాన్ శ్రీ సత్యసాయి జాతీయ నారాయణ సేవ అన్నదాన భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. నూతనంగా నిర్మించిన భోజనశాలను ప్రారంభించారు. కార్యక్రమాల్లో కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి జగదీశ్వర్‌రెడ్డి, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజబోయిన మధు, వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాసరావు, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు జానికిరామయ్య, నాయకులు కె.రామారావు, ఎస్.వెంకటేశ్వర్లు, బి.నరసింహారావు, ఎస్.నాగేశ్వర రావు, పి.చెన్నకేశ్వర్లు, ఎస్.నరసింహారావు పాల్గొన్నారు.

సహకార శాఖ కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సహకార సంఘాల కార్యకలాపాలు ప్రజలకు చేరువలో ఉండాలని, సంఘాల ద్వారా ప్రజలకు మేలు జరిగే కార్యక్రమాలు చేపట్టాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. సహకార శాఖ కార్యకలాపాలపై నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ బహుళ ప్రయోజన సౌకర్యాల కేంద్రం (ఎంపిఎఫ్సి) గోడౌన్లు, ప్రాథమిక వ్యవసాయ సంఘాలు కంప్యూటరీకరణ, ప్రాథమిక వ్యవసాయ సంఘాలు ద్వారా పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్లు ఏర్పాట్లు, పల్నాడు జిల్లా అభివృద్ధి, ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా కోల్డ్ స్టోరేజీల నిర్మాణం కోసం ప్రతిపాదిత ఐదేళ్ల కార్యాచరణ ప్రణాళిక, ప్రధాన మంత్రి జన ఔషధి కేంద్రాల ఏర్పాటు, సాధారణ సేవా కేంద్రాలు, ప్రతి సంఘములో మృత్తిక పరీక్షా కేంద్రముల (సోయిల్ టెస్టింగ్ సెంటర్స్) ఏర్పాటు, ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా పనిచేయడానికి గ్యాస్ ఏజెన్సీ, ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన అమలు, కారుమంచి ప్రాథమిక వ్యవసాయ సంఘం, ధాన్యం నిల్వ గోడౌన్, బహుళార్థసాధక సౌకర్యాల సేవా కేంద్రాల గోడౌన్లను, జాతీయ సహకార డేటాబేస్‌లో డేటాను అప్‌లోడ్ చేయడం, వ్యవసాయ, వ్యవసాయేతర రుణాలు, ఆడిట్ స్థితి, శాఖాపరమైన కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం జాతీయ సహకార వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా సహకార అధికారి ఎం.నాగరాజు, డివిజనల్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ తిరుపతయ్య, జిల్లా పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర్ నాయక్, డిఆర్‌డిఎ పీడీ ఝాన్సీరాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : స్కూలుగేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో ఇటీవల జరిగిన అండర్-19 అంతర జిల్లాల స్విమ్మింగ్ పోటీల్లో తమ విద్యార్థి కె. శివసాకేత్ బట్టర్ ఫ్లై విభాగం 200 మీటర్లలో బంగారు పతకం, 100, 50 మీటర్లలో కాంస్య పతకాలు సాధించినట్లు ఎస్ఎస్ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్.సుధీర్ గురువారం తెలిపారు. ఈనెల 9న మంగళగిరిలో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా ట్రైక్వాండో పోటీల్లో ఆర్.హనుమానాయక్ 63 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించి అంతర్ జిల్లాల పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. వీరిని కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కపలవాయి విజయకుమార్, సెక్రెటరీ -కరస్పాండెంట్, మున్సిపల్ మాజీ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, జాయింట్ సెక్రెటరీ ఊటుకూరి వెంకట అప్పారావు, పాలకవర్గ సభ్యులు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాస సాయి, పీడీ డాక్టర్ యక్కల మధుసూదనరావు అభినందించారు.

ఆశయం కోసం తుది శ్వాస వరకూ జానారెడ్డి

సిపిఎం నాయకులు భీమిరెడ్డి జానారెడ్డి సంతాప సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

నమ్మిన ఆశయం కోసం కడవరకూ నిలిచిన భీమిరెడ్డి జానారెడ్డి ఆశయాలను కొనసాగించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు సిపిఎం, రైతు సంఘం సీనియర్ నాయకులు భీమిరెడ్డి జానారెడ్డి (76) అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయనకు భార్య, కుమార్తె, కొడుకు ఉన్నారు. సిపిఎం నాయకులు ఆయన భౌతికకాయంపై జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మంగళగిరి మండలం నూతక్కి గ్రామానికి చెందిన జానారెడ్డి విద్యార్థి దశ నుండి వామపక్ష భావజాలానికి ఆకర్షితులై ఎస్ఎఫ్ఐలో చేరి విద్యార్థి సమస్యల మీద అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. తర్వాత గ్రామంలో యువజన సంఘం బలోపేతానికి కృషి చేశారు. గ్రామంలో అంజిరెడ్డి తో పాటు ఇళ్ల స్థలాల సాధనకై జరిగే పోరాటంలో ముందుండి ఇళ్ల స్థలాలు సాధించారు. సుగాలి కాలనీ, వృత్తిదారుల కాలనీ, దళిత కాలనీ ఏర్పాట్లు లో ఎనలేని కృషి చేశాడు. లంక భూములు పోరాటంలో 400 మంది పేదలకు సాగుభూమి సాధించటం వ్యవసాయ కార్మికుల కూలి పోరాటంలో రైతుగా సమస్యల మీద తన శరీరంలో ఓపిక ఉన్నంతవరకు పోరాటాలు నిర్వహించారు. కడ శ్వాస విడిచే వరకు నిలిచారని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు అన్నపురెడ్డి కోటి రెడ్డి అధ్యక్షతన సంతాపసభలో రమాదేవి మాట్లాడారు. అనారోగ్యంతో జానారెడ్డి చనిపోవడం బాధాకరమని పార్టీకి కుటుంబానికి తీరనిలోటని పేర్కొన్నారు. గ్రామంలో పార్టీ నిర్మాణానికి అంజిరెడ్డి సారధ్యంలో ఎంతగానో కృషి చేశారని నేటి వరకు పార్టీ కోసం నమ్మిన సిద్ధాంతం కోసం నిలిచారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై నేతాజీ మాట్లాడుతూ సిద్ధాంతం కోసం కష్టపడి పని చేశారని ఎటువంటి రైతాంగ సమస్య అయినా ముందుండేవారని చెప్పారు. మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర కోశాధికారి డి శ్రీనివాస్ కుమారి మాట్లాడుతూ పని పట్ల నిబద్ధత ఆయనలో ఎంతగానో నేర్చుకోవచ్చు అని అన్నారు. సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి మాట్లాడుతూ సిపిఎం పార్టీకి కుటుంబానికి తీరనిలోటని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గ్రామస్తులు చీడిపూడి నాగిరెడ్డి మాట్లాడుతూ అధ్యయనం కార్యచరణ జానారెడ్డి సొంతమన్నారు.

జానారెడ్డి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న డి రమాదేవి, జానారెడ్డి (ఫైల్‌ఫోటో)

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ

నివాళులర్పిస్తున్న పాశం రామారావు తదితరులు

మాట్లాడుతున్న ఎం రవి

అంతిమయాత్ర...

నూతక్కి గ్రామంలోని జానారెడ్డి నివాసం నుండి గ్రామ ప్రధాన కూడలి సిపిఎం కార్యాలయం మీదగా స్మశానం వరకు అంతే మాత్రం కొనసాగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు, మండల కార్యదర్శి వుద్దంటి దుర్గారావు, తెనాలి డివిజన్ నాయకులు ములక శివ సాంబిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే అజయ్ కుమార్, జొన్న శివశంకర్, నాయకులు జెవి రాఘవులు, ఎస్ ఎస్ చెంగయ్య, పిల్లలమర్రి బాలకృష్ణ, ఎం. పకిరయ్య, ఏం భాగ్యరాజు, తాడేపల్లి మండల కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, దుగ్గిరాల మండల కార్యదర్శి జెట్టి బాలరాజు, మల్లేశ్వరరావు, పి. నరసింహారావు, బుర్ర ముక్కు పిచ్చిరెడ్డి, పండల ప్రసాద్, ఐ. రాజేష్, బాలాజీ, సిహెచ్ సీతారామాంజనేయులు గడ్డం అజయ్ కుమార్ ఆర్ వి రాఘవయ్య, పి. సుగుణ కుమార్, తమ్మా ప్రసాద్ రెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రైతు సంఘం సంతాపం

నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన రైతు నాయకులు జానారెడ్డి మరణం బాధాకరమని రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జె.శివశంకర్, కంచుమాటి అజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. జానారెడ్డి ఆశయాలను నెరవేరుసామని అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నివాళులర్పిస్తున్న ఎ.కోటిరెడ్డి

నివాళులర్పిస్తున్న జొన్నా శివశంకరావు

బ్యాంక్ అధికారులకు వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

కౌలు రైతులకు రుణాల కోసం ధర్నా

ప్రజాశక్తి - పెదకాకాని

కౌలు రైతులకు ఎలాంటి నిబంధనలు విధించకుండా బ్యాంకుల ద్వారా పంట రుణాలు మంజూరు చేయాలని అలా జరగకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు అన్నారు. గురువారం పెదకాకాని మండలంలోని నంబూరు స్టేట్ బ్యాంక్, గ్రామీణ చైతన్య బ్యాంక్ వద్ద జరిపిన కౌలు రైతుల ధర్నాలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగంలో కౌలు రైతులు కీలక పాత్ర పోషస్తున్నారని 70శాతం భూమి కౌలు రైతులు సాగు చేస్తున్నరన్నారు. కౌలు రైతులు ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పుచేసి పంట పండిస్తున్నారని, ప్రభుత్వం స్పందించి కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలని కోరారు. యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. సిఐటియు మండల కార్యదర్శి నన్నపని శివాజీ మాటాడుతూ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కౌలు రైతులకు రూ.20వేలు పంట సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి తాడి బోయిన నర్సింహాద్రి అధ్యక్షత వహించారు. సంఘ నాయకులు ఎం శ్రీనివాసరావు, తాడిబోయిన శ్రీనివాసరావు, ఆర్థల శివశంకర్, కంచర్ల సాంబ శివరావు, రామిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాయకులు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, గ్రామీణ చైతన్య బ్యాంకు మేనేజర్లకు వినతి పత్రాలు ఇచ్చారు.

పెద్ద కొండూరు గ్రామంలో మాట్లాడుతున్న అజయ్‌కుమార్

లంక భూముల రైతులకు పాస్ పుస్తకాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

లంక భూములు సాగు చేస్తున్న రైతులకు పాస్ పుస్తకాలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె అజయ్ అన్నారు. మండలంలోని పెద్ద కొండూరు గ్రామంలో గురువారం జిల్లా కార్యదర్శి మన్నవ నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 40 సంవత్సరాల నుండి 120 మంది రైతులు సాగు చేస్తున్నారని వారికి గుర్తింపు లేదన్నారు. ఎన్నికల ముందు లంక భూముల రైతులకు న్యాయం చేస్తామని వాగ్దానం చేసిన మంత్రి నారా లోకేష్ లంక భూముల రైతులను పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు వల్లూరి భారతి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శెట్టి బాలరాజు ఎం భాగ్యరాజ్ దాసరి విజయ కుంపటి పుల్లయ్య జి చిన్న సుబ్బయ్య బి విజయ్ కుమార్ బి సూర్యప్రకాష్ రావు కే రాయప్ప కే సంజయ్ పాల్గొన్నారు.

నవభారత నిర్మాత నెహ్రూపై ఆర్ఎస్ఎస్ విమర్శలు తగవు

ప్రజాశక్తి-గుంటూరు

భారత సమగ్రాభివృద్ధికి పునాదులు వేసిన జవహర్‌లాల్ నెహ్రూపై ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థలు సోషల్ మీడియాలో వ్యక్తిగత హననానికి పాల్పడటం తగదని ఎపి కాంగ్రెస్ కమిటీ మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. గురువారం గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో దేశప్రగతిలో నెహ్రూ పాత్ర అనే అంశంపై జరిగిన చర్చా గోష్టిలో తులసిరెడ్డి మాట్లాడుతూ నెహ్రూ మిశ్రమ ఆర్థిక వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రభుత్వ రంగాన్ని అభివృద్ధిచేసి, పంచవర్ష ప్రణాళికలను అమలు చేశారని, అతి పేదరికంలో ఉన్న భారత్‌ను ముందుకు నడిపిన మహనీయుడని కొనియాడారు. అమెరికా, రష్యా కూటముల వైపు మొగ్గకుండా అలీన ఉద్యమానికి నాయకత్వం వహించి ప్రపంచ నాయకుడిగా గుర్తింపు పొందినారని, దేశ విభజన తర్వాత 565 సంస్థానాలను విలీనంచేసి, ఫ్రెంచ్ నుండి పుదుచ్చేరిని, పోర్చుగీసు నుండి గోవాను విముక్తి చేసి దేశ సమగ్రతను కాపాడారన్నారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ సామాజిక మధ్యమాలలో నెహ్రూ గురించి 79 తప్పుడు కథనాలను ప్రచారం చేయటం సరికాదన్నారు. మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఐఐటి, ఐఐఎం, ఇస్రో, ఎయిమ్స్, సిఎస్ఐఆర్, డిఆర్డిఓ, ఆర్ఈసి లాంటి విద్య పరిశోధనా సంస్థలను, నాగార్జునసాగర్, హీరాకుడ్, భాక్రానంగల్ లాంటి బహులార్ధసాధక నీటి ప్రాజెక్టులను, బిహెచ్ఈఎల్, ఐడిపిఎల్, సెయిల్, కోల్ ఇండియా లాంటి పారిశ్రామిక సంస్థలను ప్రారంభించి అభివద్ధిచేసి దేశం వేగంగా పయనించడానికి కారణ భూతుడయ్యాడని తెలిపారు. లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పుసత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, 9ఏళ్ల జైలు జీవితం అనుభవించారన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పూర్వ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రంగయ్య, కేంద్రీయ విశ్వవిద్యాలయ రాజనీతి శాస్త్ర పూర్వ ఆచార్యులు ప్రొఫెసర్ కొండవీటి చిన్నయసూరి, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి.ఎ.ఆర్. సుబ్రహ్మణ్యం, జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ధనుంజయరెడ్డి, డిబిఎఫ్ వ్యవస్థాపకులు కొరివి వినయ్‌కుమార్, డాక్టర్ అలా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ తులసిరెడ్డి

చదువు కోసం ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తాడేపల్లి

చదువు నిమిత్తం ఓ విద్యార్థికి రామ్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం అందజేసింది.తాడేపల్లి పట్టణానికి చెందిన మందాసు శశిధర్ చదువుకు సంబంధించి ఆర్థిక అవసరాల నిమిత్తం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న రామ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, రామ్ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ పలగాని శ్రీనివాసరావు బుధవారం ఆ విద్యార్థికి రూ.10 వేలు,మరో దాత పలగాని శివాజీ రూ.10 వేలు చెక్కు రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థి తల్లి పద్మజ డాక్టర్ పలగాని శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పుర పెద్దలు కంచర్ల కాశయ్య, లచ్చి తులసి దాస్, తదితరులు పాల్గొన్నారు.

వీధికుక్కల సంతాన నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు గుంటూరు నగరంలో వీధికుక్కలను ప్రజలకు ఇబ్బందులు లేకుండా వాటికి శాస్త్రీయ పద్ధతిలో సంతాన నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయటానికి తగిన ఎబిసి సెంటర్‌ని పొన్నూరు రోడ్డులో వేగంగా నిర్మాణం చేస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం జీఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ అధ్యక్షతన ఏబిసి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇటీవల మేనేజ్‌మెంట్ ఆఫ్ స్ట్రేట్ యానిమల్స్‌పై నిర్దేశిత మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. సదరు మార్గదర్శకాల మేరకు గుంటూరు నగరంలో కూడా వీధి కుక్కలకు సంతాన నియంత్రణ ఆపరేషన్లను చేపట్టడం ద్వారా వాటి సంతతిని తగ్గించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిరోజు వీధి కుక్కల సమస్యలపై పలు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. పొన్నూరు రోడ్‌లో ఏబిసి సెంటర్ నిర్మాణ పనులు కూడా త్వరితగతిన పూర్తిచేయడానికి ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. జీఎంసికి ప్రత్యేకంగా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌ని కేటాయించాలని పశుసంవర్ధక శాఖకు లేఖ రాస్తున్నామన్నారు. జంతు ప్రేమికులు కూడా వీధి కుక్కల సమస్యల పరిష్కారానికి జీఎంసి చేపట్టే చర్యలకు సహకరించి ప్రజల సమస్యలు తీర్చడంలో భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ, ఏడి చక్రవర్తి, విఎఎస్ ఈశ్వరరెడ్డి, జీఎంసి సిఎంఓహెచ్ డాక్టర్ పి.శాంతి కళ, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీనారాయణ, కమిటి సభ్యులు ప్రదీప్ జైన్, ప్రజారోగ్య విభాగ సూపరిండెంట్ పోలేశ్వరరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

పి-4 కార్యాచరణ, క్షేత్రస్థాయి ఫలితాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

అధికారులకు సూచించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కూటమి ప్రభుత్వ ప్రధాన ఆశయమై న పీ-4 అమల్లో అధికారులు, నిర్లక్ష్యాన్ని వీడాలని, గ్రామ, మండల, పట్టణ స్థాయి నాయకులతో సమన్వయం చేసుకుంటూ బంగారు కుటుంబాల కలలు ఆశయాల్ని నిజం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. గురువారం స్థానిక క్యాంపు కార్యా లయంలో ఆయన పీ-4 అమలు, ప్ర జలు అందించే అర్జీల పరిష్కారంపై (పీజీఆర్ఎస్) పైనియోజకవర్గ ప్రత్యే కాధికారులు, వివిధ విభాగాల అధి కారులు, సిబ్బందితో ప్రత్యక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపా లన్న సత్సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్ర బాబు పీ-4కు శ్రీకారం చుట్టా రన్నారు. పీ-4 విశిష్టత, విధివిధానా లపై అధి కారులు అవగాహన పెంచు కోవాలన్నారు. విజన్ - 2047 లక్ష్య సాధన దిశగా అభివృద్ధి, సంక్షేమంలో ఏ.పీ.ని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. సచివాలయ సిబ్బంది గుర్తించిన బంగారు కుటుంబాల బాధ్యతల్ని మార్గదర్శులకు అప్పగించడంతో పాటు, మార్గద ర్శుల ఎంపికలో అధికార యంత్రాంగం చురుగ్గా వ్యవహరించా లన్నారు. స్థానికంగా ఉండే ఎన్ఆర్ఐలు, వివిధ రంగాల్లో స్థిరపడిన వారి వివరాల ను ఆయా గ్రామ, మండల, పట్టణ నాయకుల్ని సంప్రదించి సేక రించాలని, వారి ద్వారా మార్గదర్శులకు చేరు వ కావాలన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, బీజేపీ నాయకులు మల్లెల శివ నాగేశ్వరరావు, టీడీపీ సమన్వయ కర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్య క్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్య నారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరి బాబు, మూడు మండలాల ఎంపీడీవోలు, పి4 మహమ్మద్ అలీ, ప్రత్యేక సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఝాన్సీరాణి

మోడల్ క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్ శిక్షణ

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక మున్సిపల్ కార్యాయలంలో మూడు రోజుల పాటు జరిగే మోడల్ క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్ శిక్షణను ప్రాజెక్ట్ డైరెక్టర్ ఝాన్సీరాణి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లాలోని తొమ్మిది మండలాల ఏపిఎంలు, సిసి, అకౌంటెంట్‌లు, ఐదు మండలాల మండల సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు. మాన్యువల్ యాక్షన్ ప్లాన్‌లు తయారు చేయటం, దీనిలో ఆరోగ్యం, హాస్పిటల్లో కాన్పులు, విద్య, సామాజిక భద్రత అంశాలు తదితర అంశాలపై శిక్షణ ఇస్తారన్నారు. కార్యక్రమంలో రాజా ప్రతాప్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రజని, ఐదు మండలాల అధ్యక్షులు, వినుకొండ మండల సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, సెక్రటరీ కమల, ఎపిఎం రామాంజనేయులు, తొమ్మిది మండలాల ఎపిఎంలు, సిసిలు, అకౌంటెంట్‌లు, సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

విధులు చేపట్టిన ఎంఈఓ జ్యోతి

ప్రజాశక్తి-ఈపూరు

ఈపూరు మండల ఎఫ్ఎసి ఎంఈఓ-1గా దేవనబోయిన జ్యోతి గురువారం బాధ్యతలు చేపట్టారు. మాచర్ల ఎంఈఓ-1గా పనిచేస్తూ బదిలీపై ఈపూరు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు కఅషి చేస్తానన్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ జ్యోతిని ఎంఈఓ-2 రామ తులసి, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

ఈపూరు, ముప్పాళ్లలో గ్రంథాలయ వారోత్సవాలు

నేటి నుండి 20వ తేదీ వరకు ఈపూరు, ముప్పాళ్ళ శాఖ గ్రంధాలయాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ నిర్వహకులు గంటా శ్రీనివాసరావు, ఎస్.నాగలక్ష్మి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా జరిగే పోటీల్లో విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

సేంద్రీయ ఎరువులతో భూసారం వృద్ధి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడటం వల్ల భూసారం పెంపొందుతుందని సత్తెనపల్లి ఎడిఏ బి.రవిబాబు రైతులకు సూచించారు. మండలము లోని గుడిపూడి గ్రామంలో పల్నాడు జిల్లా, జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు భూసారం పెంపు పై రైతులకు అవగాహన కార్యక్రమంగురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి యం. అరుణ మాట్లాడుతూ జీవన ఎరువులు వాడుకొని రసాయనిక ఎరువుల వాడకం తగ్గించుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో, సత్తెనపల్లి మండల వ్యవసాయ అధికారి బి.సుబ్బారెడ్డి గుడిపూడి నాయకులు లగడపాటి గజానన, లగడపాటి రామారావు, సోసైటి అధ్యక్షులు గద్దె అప్పారావు రైతులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

ఎన్‌జిజివోస్ అధ్యక్షుడిగా వెంకట్రావు

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఆంధ్రప్రదేశ్ ఎన్జీజివోస్ అసోసియేషన్ పెదకూరపాడు తాలూకా యూనిట్ ఎన్నికలు గురువారం సజావుగా జరిగాయి. ఈ ఎన్నికల్లో పి.వెంకట్రావు అధ్యక్షుడిగా, కె.శ్రీనివాసరావు కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులు ఇవి అప్పారావు, అంబేద్కర్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో తాలూకా పరిధిలోని ప్రభుత్వ ఉద్యోగులు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ రవిబాబు

వాహనదారులతో మాట్లాడుతున్న ఎస్ఐ రవిబాబు

ప్రజాశక్తి - క్రోసూరు

మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవని క్రోసూరు ఎస్ఐ పి.రవిబాబు అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని దొడ్లేరు గ్రామంలో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాల నివారణ కోసమే పోలీసులు పని చేస్తున్నారని, వాహనదారులు ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించవద్దు అని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు, సురక్షితమైన డ్రైవింగ్ గురించి తగు జాగ్రత్తలు తెలిపారు. వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలని, వాహ నాలకు ఉన్న పెండింగ్ చలాన్లు కట్టివేయాలన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించి పోలీసు వారికి సహకరించాలని అతివేగం ప్రమాదకరమని సురక్షిత ప్రయాణంతో గమ్యానికి చేరుకోవచ్చని ఆయన అన్నారు.

నేటి నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ అధికారి మాచర్ల మెర్సీ తెలిపారు. గురువారం స్థానిక గ్రంథాలయ ఆవరణలో విలేకరులతో ఆమె మాట్లాడారు. శుక్రవారం నుంచి 20వ తేదీ వరకు వారోత్సవాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాల విద్యార్థులు, సేవా సంస్థ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని గ్రంథాలయ అధికారి మెర్సీ కోరారు.

క్రోసూరులో..

ప్రజాశక్తి - క్రోసూరు

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వల్లభాపురం, క్రోసూరు గ్రంథాలయాధికారిణి వీరాంజమ్మ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

చిన్నతనం నుండే నైపుణ్యాల అభివృద్ధికి స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

స్థానిక రామిరెడ్డి పేట నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్‌లో భాగంగా నర్సరీ, యుకేజీ చిన్నారుల తల్లిదండ్రులతో గురువారం సమావేశం నిర్వహించారు. మొదటి సెమిస్టర్‌లో చిన్నారుల అభ్యాసన పురోగతిని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించారు. ఏజిఎం లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నారుల నైపుణ్యాలు, ప్రెజెంటేషన్ స్కిల్స్ చిన్నతనం నుండే అలవడేందుకు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం దోహద పడుతుందన్నారు. ఆత్మవిశ్వాసంతో తమ చిన్నారులు చెబుతున్న సమాధానాలు, ప్రాజెక్ట్ వర్కులు చూసి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారన్నారు. ప్రిన్సిపాల్ షేక్ మహమ్మద్ బాషా మాట్లాడుతూ మారుతున్న విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యా బోధన అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.డి. హెడ్ మారియా, జోనల్ కో-ఆర్డినేటర్ రీహానా, ఈ-కిడ్స్ వైస్ ప్రిన్సిపల్ ధనలక్ష్మి, సాఫ్ట్ స్కిల్స్ అఖిల, ఏఓ సతీష్, పిడి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

చిన్నారుల ప్రాజెక్టులను పరిశీలించి తల్లిదండ్రులకు వివరిస్తున్న ఏజిఎం లక్ష్మణ్ రెడ్డి

కుష్టువ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపొద్దు

ప్రజాశక్తి - రాజుపాలెం

మాట్లాడుతున్న డాక్టర్ రవితేజ

కుష్టు వ్యాధి గ్రస్తుల పట్ల వివక్షత చూపవద్దనీ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ రవితేజ, డాక్టర్ పాల్ రవి సూచించారు . జాతీయ కుష్ఠు నివారణ కార్యక్రమంలో భాగంగా గురువారం రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు, ఆరోగ్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం 12 నెలల కు సరిపడా మందులు ఉచితంగా అందిస్తారన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు ప్రత్తి జీవనరావు, ఉషారాణి, ఎమ్.ఎల్.ఎచ్.పి.లు, ఆరోగ్య , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి: ఎంఈఓ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ప్రభుత్వ పాటశాలల అభివృద్ధికి కృషి చేస్తానని మాచర్ల ఎంఈఓ-1 కోట్ల కోటేశ్వరరావు అన్నారు. ఎంఈఓగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కోటేశ్వరరావును స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పాత్లావత్ రాంచంద్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ముస్లిం మైనారిటీ నాయకుడు మస్తాన్,రావుల శ్రీను,కోదండ రామ్ నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

కార్పొరేట్ల చేతుల్లోకి అసైన్డ్ భూములు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పేదల అసైన్డ్ భూములను కార్పొరేట్లకు అప్పజెప్పే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేయడాన్ని పౌర హక్కుల సంఘం వ్యతిరేకిస్తోందని సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 36 లక్షల 36 వేల 748 ఎకరాల అసైన్డ్ భూమి ఉందని, ఫ్రీ హోల్డ్‌కు అవసరమైన భూములు 13 లక్షల 62 వేల 345 ఎకరాలు ఉన్నట్లు గుర్తించింది. ఇప్పటికే 9,93,248 ఎకరాలను ప్రభుత్వం ఫ్రీ హోల్డ్ చేసింది మొత్తం మీద విద్యుత్ పునరాత్పాతక ప్రాజెక్టుల లీజుకు ఇచ్చేందుకు 26 లక్షల 43,500 ఎకరాల భూమి ఉన్నట్లు అంచనా ఈ భూములు సోలార్ విండ్ సిబిజి పంపు స్టోరేజ్ కంపెనీలకు మాత్రమే లీజుకు ఇచ్చేలా ప్రభుత్వం దిశను నిర్దేశించిందని పేర్కొన్నారు. పేదల భూములను కొల్లగొట్టడానికి రకరకాల జీవోలు తీసుకువస్తున్నారు. అసైన్డ్ భూములను కార్పొరేట్లో కట్టుబెట్టే విధానాన్ని వెంటనే విడనాడాలని పౌర హక్కుల సంఘం డిమాండ్ చేస్తున్నది.

కేసానుపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మండలంలోని కేసానుపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు గురువారం ప్రారంబించారు. 30 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు, 0 లక్షలతో మురుగు కాల్వల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో నరసరావుపేట నియోజకవర్గంలో అభివఅద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా సాగుతున్నాయన్నారు. ప్రతి ఇంటికీ మంచి నీరు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు అందించడమే లక్ష్యమన్నారు.

మాచర్ల ఎంఈఓ-1గా కోటేశ్వరరావు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

స్థానిక విద్యాశాఖాధికారి1గా కె. కోటేశ్వరరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. పట్టణంలోని స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ 2 అల్లి సురేష్ సమక్షంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. కోటేశ్వరరావు కు యుటిఎఫ్, ఎస్టియు, ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

సుబ్బారెడ్డి మృతికి సంతాపం

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని 75 తాళ్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు చిర్ర సుబ్బారెడ్డి అకాల మృతి తీరని లోటు అని పల్నాడు జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి అర్తిమల్ల రమేష్ అన్నారు. గురువారం సుబ్బారెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతితెలిపారు. ఈ కార్యక్రమంలో గళ్ళా బాబురావు, బెల్లంకొండ రాంగోపాల్ రావు, మద్దినేని సత్యం, పాటిబండ్ల యోహాను, 75 తాళ్లూరు గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి నాయకునికి ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న టిడిపి కొత్తపేట యూనిట్ ఇన్‌చార్జి మామిడి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ గురువారం పరామర్శించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దరువూరి నాగేశ్వరరావు, సీతయ్య, సదనం హరి, జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో పారిశుధ్యాన్ని మెరుగుపరచరా?

డిప్యూటీ కమిషనర్‌ను నిలదీసిన పేదలు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

తాడేపల్లి మున్సిపాలిటీలో భాగస్వామ్యంగా ఉన్న మా ప్రాంతంలో పారిశుధ్యాన్ని ఎందుకు మెరుగుపరచారా అంటూ తాడేపల్లి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌ను కుంచనపల్లి దళితవాడ వాసులు గురువారం నిలదీశారు. పారిశుధ్య పనులు పరిశీలించడానికి వచ్చిన తాడేపల్లి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీకాంత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె.శివప్రసాద్‌ను నిలదీశారు. రోజుల తరబడి ఇంటి పరిస రాలలో వాడిన వ్యర్థపు చెత్తను కార్మికుల చేత

పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని డిప్యూటీ కమిషనర్ నిలదీస్తున్న పేదలు

ఎత్తించరా? ఎక్కడి చెత్త అక్కడే నిలిచి పోయి దోమలు ప్రబలి, దుర్గంధం వెదజల్లుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుధ్య కార్మికులను దళితవాడ లోకి పంపించ డానికి అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తు న్నారని , మేం పన్నులు కట్టడం లేదా అని పలువురు యువకులు అధికారుల ముందు వాపోయారు. దళితవాడకు చెందిన చింతా బత్తిని జార్జి మాస్టర్ ఎక్కడి చెత్త అక్కడే నిలిచిపోయి, రోజుల తరబడి చెత్త కుప్పలు ప్రతి రోడ్డులో దర్శనమిస్తున్నాయని అన్నారు. దళిత వాడలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. మున్సిపాలిటీలో పనిచేసే కొందరు ఉద్యోగులే స్థలాలను అక్రమిస్తు న్నారని అధికారులు కట్టడి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్పందించిన డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ బి.శ్రీకాంత్ తక్షణమే పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు చర్యలు చేపడతామని, కార్మికులను పెంచి, ఎప్పటికప్పుడు పనులు సమీక్షిస్తామని అన్నారు.

రేపల్లె నుంచి తిరుపతికి ఆర్టీసీ బస్ సర్వీస్

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఆర్టీసీ డిపో నుండి ఈనెల 15వ తేదీ నుండి తిరుపతికి సూపర్ లగ్జరీ బస్ సర్వీస్ ఏర్పాటు చేసినట్లుగా డిపో ఆర్టీసీ మేనేజర్ కె.పిచ్చయ్య గురువారం తెలిపారు. 15వ తేదీ రాత్రి 8.15 మంగళగిరి బస్టాండ్ నుండి గుంటూరు, ఒంగోలు, నెల్లూరు మీదుగా తిరుపతి 5.45 నిమిషాలకు చేరుతుందని తెలిపారు.

పుస్తకాలు అందజేస్తున్న రవికుమార్

జెడ్పీ పాఠశాలకు పుస్తకాల వితరణ

ప్రజాశక్తి- తాడేపల్లి

అంబటిపూడి దక్షిణామూర్తి, విశాలాక్షి దంపతుల జ్ఞాపకార్థము వారి కుమారుడు ఎ.రవికుమార్ గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుస్తక భాండాగారానికి శతక దర్శనం మూడు సంపుటాలు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి మాట్లాడుతూ పుస్తక పఠనం మంచి అభిరుచి పెంపొందిస్తుందని, గతంలో జరిగిన సంఘటనలను కళ్ళ ముందు ఉంచుతుందని చెప్పారు. ఆసక్తిగల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల పుస్తక బాండాగారం నుండి తీసుకుని చదువుకోవాలని తెలిపారు.

ముస్లిమ్ మైనార్టీ మండల అధ్యక్షునిగా ఖలీల్

ప్రజాశక్తి - పెదనందిపాడు

మంత్రి లోకేష్‌ను కలిసిన ఖలీల్ (ఫైల్)

మండల తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడిగా షేక్ ఖలీల్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా పదవికి తోడ్పడిన నియోజకవర్గం, మండల సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ కోసం కష్టపడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావుకు సన్మానం

సన్మానిస్తున్న రచ్చబండా ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు

ప్రజాశక్తి - మంగళగిరి

కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన తెలుగుదేశం పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు విన్నకోట శ్రీనివాసరావును రచ్చబండ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దేవతి భగవన్నారాయణ మాట్లాడుతూ విన్నకోట శ్రీనివాసరావు కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులు కావడం ఎంతో హర్షించదగ్గ విషయమని అన్నారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కాపు కార్పొరేషన్ డైరెక్టర్ బాధ్యత లను తనకు కేటాయించిన మంత్రి, నియోజకవర్గ శాసన సభ్యులు నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ రాష్ట్ర నాయకులు చీదెళ్ల వాసు, రచ్చబండ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు పేర్ల కృష్ణ, మాజేటి బాలాజీ, పసుమర్తి మురళీకృష్ణ, బొడ్డు కోటేశ్వరరావు, పూర్ణచంద్రమౌళి, గార్లపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లిలో..

ప్రజాశక్తి- తాడేపల్లి

విన్నకోట శ్రీనివాసరావును ఉండవల్లిలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తోట సాంబశివరావు, చందు జనార్ధన్, డి.కృష్ణ, జె.రాజేష్, సీనియర్ కాపు నాయకులు చందు భవన్నారాయణ, ఉండవల్లి గ్రామ అధ్యక్షులు వంగా నరేంద్ర, బసివిరెడ్డి, కేలి వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు చవ్వాకుల కోటేష్ బాబు, అంబటి తిరుపతిరావు, వీరిశెట్టి వెంకటేశ్వరరావు, నానాజీ, తెలుగుదేశం నాయకులు ఎర్రం శెట్టి రాము, రంగిశెట్టి నరేంద్ర, కరుణాకర్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

పాడి రైతులకు మందు పంపిణీ చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలోని యనమదల గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషను, ఆంధ్ర ప్రదేశ్ పశు గణన అభివృద్ధి సంస్థ పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల గర్భ కోశ వ్యాధుల చికిత్స శిబిరం ఏరియా వెటర్నరీ హాస్పటల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కట్ట సుగన్యారావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ముఖ్య అతిధిగా వచ్చేసిన జాయింట్ డైరెక్టర్ డాక్టర్ టి.వి.సుధాకర్ మాట్లాడుతూ పశువులను సరైన రీతిలో మేపాల్సిన పద్ధతులను, సకాలంలో చూడి కట్టించడం వలన వచ్చే ఉపయోగాలు, గర్భ కోశ వ్యాధి నివారణ చర్యలు గురించి రైతులకు తెలియజేశారు. మొత్తం 45 గేదెలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వై.సుధాకర్, వంగిపురం పశువైద్య అధికారి డాక్టర్ హరీష్ ఖన్నా, గొట్టిపాడు పశువైద్యులు డాక్టర్ కె.వి.ఎస్.నంద కిశోర్, పాడి రైతులు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - మంగళగిరి

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం 20వ తేదీ వరకు జరుగతాయని గ్రంథాలయ అధికారి ఎన్.ఆరోగ్యం గురువారం తెలిపారు. పట్టణ ప్రజలు, పెద్దలు, విద్యార్థిని, విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీలో 'బ్రెయిన్' లేబొరేటరీ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ప్రతిష్టాత్మక బయో మెడికల్ రీసెర్చ్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (బ్రెయిన్) నెట్‌వర్క్ లేబొరేటరీని ఏర్పాటు చేశారు. రూ.1.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ ను ఈ నెల 14న ఐసీఎంఆర్-నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజీ (చెన్నై) డైరెక్టర్ ప్రొఫెసర్ మనోజ్ ముర్వేకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించ నున్నారు. కాగా ఐసీఎంఆర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ గణేష్ కుమార్ గౌరవ అతిథిగా హాజరు కానున్నారు. యూనివర్సిటీలోని జెసీ బోస్ బ్లాక్‌లో ఏర్పాటు చేసిన ఈ బ్రెయిన్ ల్యాబ్‌లో మూడు యూనిట్లు ఉన్నాయి. మొదటిది బయోమెకానిక్స్ యూనిట్ కాగా, రెండు, మూడు యూనిట్లు గా బయో సిగ్నల్స్, కంప్యూటింగ్ యూనిట్లను ఏర్పాటు



పనులను పరిశీలిస్తున్న వైస్‌ఛాన్సలర్ సతీష్‌కుమార్, బ్రెయిన్ లేబొరేటరీ

చేశారు. బయోమెకానిక్స్ యూనిట్‌ను గెయిట్ ల్యాబ్ గానూ పిలుస్తున్నారు. దేశవ్యాప్తంగా గెయిట్ ల్యాబ్‌కు విశేషమైన ప్రాధాన్యత ఉంది. పార్కిన్సన్ వ్యాధి, ఆర్థో ఆర్థరైటిస్, కార్డియో వాస్క్యుటర్, బ్రెయిన్ స్ట్రోక్ నంటి కీలక రోగాలతో, సమస్యలతో బాధపడే రోగులకు ఇక్కడ ఆయా వ్యాధి లక్షణాలను గుర్తించడం జరుగుతుంది. అంతేకాకుండా

నేడు ప్రారంభించనున్న ఐసిఎంఆర్ డైరెక్టర్

క్రీడాకారుల శరీరంలో కనిపించే మార్పులు, కండరాల కదలికలు, మెదడులో వచ్చే తరంగాలు వంటి కీలక లక్షణాలను ముందుగానే గుర్తించడం జరుగుతుంది. ఇందుకోసం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగిస్తారు. ఈ విధంగా లక్షణాలను గుర్తించిన తరువాత వాటికి ఆడ్వా న్స్ టెక్నాలజీని జోడించి నూతన పరిశోధనలు చేయనున్నారు. ఇందుకోసం మంగళగిరి ఎయిమ్స్, సిబార్ డెంటల్ కాలేజీ, ఐజీ కార్ (కల్పాకం)లతో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఒప్పందం చేసుకుంది. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సతీష్ కుమార్ లేబొరేటరీ ఏర్పాటు పనులను గురువారం పరిశీలించారు. కోఆర్డినేటర్ డాక్టర్ సునీతకు పలు సూచనలు చేశారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

345వ రోజుకు సిమెంట్ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

చట్టపరంగా తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 345వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో చిట్టిమల్ల పిచ్చయ్య, ముసలా సాంబశివరావు, కె.హగ్గయ్య, కొండా, బి.సూర్యప్రకాష్ కూర్చున్నారు. కార్మిక నాయకులు కె.స్టీవెన్, డి.నాగేశ్వరావు, వై.సాంబశివరావు, షేక్ సుభాని, ఎం. గురవయ్య, ఆశీర్వాదం దీక్షలను ప్రారంభించారు. కార్యక్ర మంలో శివకుమారి, రిబ్కా, సువర్ణ, నాగమల్లీశ్వరి, శారమ్మా పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న టిడిపి నాయకులు

ఎల్వోసీ చెక్కుల అందజేత

ప్రజాశక్తి - మంగళగిరి

అనారోగ్యంతో బాధపడుతున్న మంగళగిరి వీవర్స్ కాలనీకి చెందిన పొదిలి గీతాంజలి కి రూ. 8,00,000 లు, సిందే వెంకటేశ్వరరావు కు రూ. 5,00,000 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్వోసీ)లు మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరయ్యాయి. భాధితుల ఇంటికి వెళ్ళిమంజూరు పత్రాలను టీడీపీ నాయకులు గురువారం అందజేశారు. కార్యక్రమంటో టిడిపి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, గుత్తికొండ ధనుంజయరావు, నల్లగొర్ల శ్రీరామకృష్ణ, తిరుమల శెట్టి హనుమంతరావు, వంగర లక్ష్మయ్య, వంగర హనుమాన్, గోలి సాయికిరణ్, జొన్నాదుల నాగ మల్లేశ్వరరావు, గోలి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

25న ఇప్పటం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సమావేశం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని ఇప్పటం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సమావేశం ఈనెల 25వ తేదీన సంఘం కార్యాలయంలో జరుగుతుందని ఛైర్‌పర్సన్ పోకల బాపయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సహకార పరపతి సంఘం సభ్యులు ఈ సమావేశానికి తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

పత్తి పంటను పరిశీలిస్తున్న అధికారులు

రైతు సేవా కేంద్రాల్లో పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

రైతులు పత్తి పంట అమ్ముకోవాంటే ముందుగా రైతు సేవ కేంద్రాలలో నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి సుగుణ బేగం తెలిపారు. గురువారం మండలంలోని గొట్టిపాడు గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. సస్య రక్షణ కేంద్రం ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి కె.వీరయ్య చౌదరి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ పొలంబడి 14 వారాల సెషన్ విజయవంతంగా నిర్వహించామని, రబీ సీజన్‌కి సంబంధించి శనగ మొక్క జొన్న పంటలలో ట్రైకోడెర్మ విరిడేతో విత్తన శుద్ధి గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఎ షణ్ముఖ, ఏఈఓ నిలాంబరం, రైతులు పాల్గొన్నారు.

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా కేంద్ర గ్రంథాలయాల సంస్థ ఆధ్వర్యంలో నేటి నుండి 20వ తేదీ వరకూ గ్రంథాలయ వారోత్సవాలను గుంటూరులో జిల్లా కేంద్ర గ్రంథాలయం, జిల్లా వ్యాప్తంగా ఉన్న 97 శాఖ గ్రంథాలయాలు నిర్వహించనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని శాఖ గ్రంథాలయాలతోపాటు 32 గ్రామీణ గ్రంథాలయాలు, 103 పుస్తక పంపిణీ కేంద్రాల ద్వారా ప్రజలకు ఎనలేని సేవలు అందిస్నుట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల్లో 11,12,029, జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 51,862 పుస్తకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, 1,22,361 మంది గ్రంథాలయాల్లో సభ్యత్వం కలిగి ఉన్నారన్నారు. సంవత్సరానికి 19,32,246 మంది పాఠకులు గ్రంథాలయాన్ని సందర్శిస్తున్నారని, 3,22,632 పాఠకులు పుస్తకాలను ఇళ్లకు తీసుకెళ్లి చదువుతున్నారని, 4,76,877 మంది పాఠకులు పరామర్శ విభాగంలో పుస్తకాలను పరామర్శించారన్నారు.జిల్లా కేంద్ర గ్రంథాలయంలో రిఫరెన్స్ విభాగంలో పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అమూల్యమైన సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ విభాగం ఎయిర్ కండిషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అలాగే 20 కంప్యూటర్లతో ఎయిర్ కండిషన్ చేయించి, ఇంటర్నెట్ విభాగం పాఠకులకు ఉచిత సేవలు అందిస్తుందన్నారు. అలాగే సమావేశ మందిరం కూడా ఎయిర్ కండిషన్ చేయించామన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం తోపాటు, శాఖ గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు సంబంధించిన 'రీడర్స్ ఆన్ డిమాండ్ పుస్తకాలు' విద్యార్థులు అడిగిన మేరకు తెప్పించి అందుబాటులో ఉంచటం, పాఠకులకు మినరల్ వాటర్ సౌకర్యం కల్పించామన్నారు. జిల్లాలో 6 గ్రేడ్ 1, 12 గ్రేడ్ 2 శాఖ గ్రంథాలయాలకు త్వరలో డిజిటలైజేషన్ చేయించటానికి చర్యలు తీసుకుంటామన్నారు. సభ్యత్వం పెద్దలకు రూ.200లు, పిల్లలకు రూ.50లు మాత్రమేనని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించుకోవాలని కోరారు.

కళ్లం కాలేజీలో ఆరోగ్య పరీక్షలు, అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

చౌడవరంలోని కళ్లం ఇంజినీరింగ్ కాలేజిలో విద్యార్థులకు, అధ్యాప కులకు గురువారం ఆరోగ్య పరీక్షలు, అవ గాహన కార్యక్రమం నిర్వ హిం చారు. ఈ సందర్భం గా సుమారు 150 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం. ఉమాశంకర్‌రెడ్డి తెలిపారు.మెడికల్ క్యాంప్‌ను కొనాక్ డయాగ్నస్టిక్ ఇన్‌ఛార్జి డిటి సాయిబాబా, టెక్నికల్ బృందం ఆధ్వర్యంలో బిపి, షుగర్, థైరాయిడ్, బిఎంఐ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి, వివిధ డిపార్ట్‌మెంట్ హెడ్స్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ అసోసియేట్ ప్రొఫెసర్ దోరశిల శ్రీనివాసులురెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ పిఎల్ మాధవరావు పాల్గొన్నారు.

పుస్తకాన్ని రచించిన విద్యార్థులు

పాథోకేర్ పుస్తకాన్ని రచించిన చలపతి విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు : పాథోఫిజియాలజీపై చలపతి ఫార్మసీ కాలేజిలోని బి.ఫార్మసీ విద్యార్థులు 'పాథోకేర్' పుస్తకాన్ని రూపొందించారని కళాశాల ప్రిన్సిపాల్ నాదెండ్ల రామారావు తెలిపారు. గురువారం ఆయా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఇప్పటి వైద్యశాస్త్రంలో ప్రతివ్యాధి వెనుక ఉన్న మూలకారణాలు, శరీరంలో జరిగే జీవరసాయన మార్పులు, అవయవాల ప్రతిస్పందనలను అర్థం చేసుకోవడం అత్యంత అవసరమని, ఈ సమగ్ర అవగాహననే 'పాథోఫిజియాలజీ' అంటారని తెలిపారు. ఇటీవలి కాలంలో జీవనశైలి మార్పులు, పర్యావరణ కాలుష్యం, కొత్త కొత్త ఔషధాల వినియోగం వలన అనేక వ్యాధులు మారుతున్న స్వరూపంలో కనబడుతున్నాయని, ఇలాంటి సమయంలో పాథోఫిజియాలజీ జ్ఞానం విద్యార్థులకు, పరిశోధకులకు వైద్య రంగానికి శాస్త్రీయ దక్కోణాన్ని అందిస్తుందని వివరించారు. ఈ ఉద్దేశంతోనే తమ కళాశాల విద్యార్థులు ఎ.శిరీష, ఎస్.జయశ్రీ నాగసంధ్య, ఎం.సాయిహారిక, ఎం.శైలజ, బి.సాయితేజ, షేక్.సుఫియా 'పాథోకేర్' అనే పుస్తకాన్ని రచించారన్నారు.వైద్య, ఫార్మసీ విద్యార్థులు, అలాగే ఆరోగ్య రంగంలో ఉన్నవారికి వ్యాధుల వెనుక ఉన్న శాస్త్రీయ ఆధారాలను అర్థమయ్యేలా చేయడం, ప్రతి వ్యాధి పరిస్థితిని సరళంగా, శాస్త్రీయంగా మరియు విద్యార్థులకు అనుకూలంగా వివరించడం ఈ పుస్తకం యొక్క ప్రత్యేకతని తెలిపారు. చలపతి విద్యా సంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

ఎఎన్‌యు దూరవిద్య పీజీ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం పరిధిలో ఈ ఏడాది జూలై, ఆగస్టు మాసాలలో జరిగిన పలు పీజీ కోర్సుల పరీక్ష ఫలితాలను దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు, పరీక్షల విభాగ కోఆర్డినేటర్ ఆచార్య డి. రామచంద్రన్ లు గురువారం విడుదల చేశారు. ఎంఏ సంస్కృతం, ఎంఏ పొలిటికల్ సైన్స్ మొదటి, ద్వితీయ, తృతీయ, నాల్గవ సెమిస్టర్, ఎమ్మెస్సీ జువాలజీ, బోటనీ, మైక్రో బయాలజీ మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. పీజీ కోర్సులకు ప్రతి పేపర్ కు రూ. 960 చొప్పున ఈనెల 25వ తేదీలోగా ఫీజు చెల్లించాలని వెల్లడించారు. రీవాల్యుయేషన్కు దరఖాస్తులు ఈనెల 29 తేదీ లోగా అంద జేయాలని సూచించారు.పూర్తి వివరాలను వర్సిటీ వెబ్సైట్ నుండి పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో పరీక్షల విభాగ డిప్యూటీ రిజిస్ట్రార్ జైనలుద్దీన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణవేణి, కోదండపాణి, సూపరింటెండెంట్ టంకశాల వెంకటేశ్వర్లు, ఉద్యోగులు వలి తదితరులు పాల్గొన్నారు.

మాతృ మరణాల నివారణకు ప్రాధాన్యం : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

జిల్లాలో మాతృ మరణాలు సంభవించ కుండా గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా వైద్య అధికారులు ఆరోగ్య, ఆశా, ఎం.ఎల్.హెచ్.పీలు సమన్వయంతో నిరంతరం విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. మాతృ మరణాల నివారణే ప్రాధాన్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని స్పష్టం చేశారు. గురు వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాత మరణాల సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో 2025 మే నుండీ అక్టోబర్ వరకు జరిగిన 8 మాత మరణాలకు సంబంధించిన పూర్తి వివరాలు సంబంధిత ప్రాథమిక కేంద్రాల వైద్య అధికారులు, చికిత్స అందించిన వైద్యులు, కమిటీ సభ్యులు, మరణించిన మహిళల కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్‌కు వివరిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైరిస్కు గర్భిణులను, డాక్టర్లు, సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని చెప్పారు. ఆరోగ్య పరీక్షలు, పౌష్టికాహారం ప్రాధాన్యత, రక్తహీనత నివారణపై అవగాహన కల్పించాలన్నారు. రక్త పోటు విషయంలో గర్భిణులను చైతన్యం చెయ్యాలని, ప్రతి హైరిస్క్ ఎ.ఎన్.సీ ని తప్పక ట్రాక్ చేసి సుఖ ప్రసవవం అయ్యేవిధంగా చూడాలని సూచించారు. చికిత్సకు సంబంధించిన డాక్యుమెంట్లు సక్రమంగా నిర్వహణ, పర్యవేక్షణ చేయాలని, తప్పులు లేకుండా నివేదికలు రాయాలని, ప్రైవేట్ హాస్పిటల్ నిర్వాహకులను ఆదేశించారు. ప్రైవేట్ హాస్పిటల్ లు హై రిస్క్ కేసుల పరిస్థితి ఎప్పటికప్పుడు రోగి సంబంధికులకు వివరించా లన్నారు. మాతృమరణాల నివారణ మన అందరి బాధ్యత అని, క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది నుంచి జిల్లాస్థాయి వైద్యాధికారులు, అంగన్వాడి వర్కర్లు సమష్టిగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, డిసిహెచ్ఎస్, డాక్టర్ రంగారావు, ఐసిడిఎస్ పి.డి ప్రసూన, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఏఎస్ శ్రావణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్‌మెయిల్ చేస్తే కఠిన చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో కొంత మంది మీడియా ముసుగులో బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఇటువంటి వారిని ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ హెచ్చరించారు. తుళ్ళూరు సీఐ మాతంగి శ్రీనివాస్‌ను టార్గెట్ చేస్తూ, ఒక వ్యక్తి ఓ చానల్ రిపోర్టర్ సాయంతో కుట్ర పన్నినట్లు విచారణలో తేలిందని ఆయన తెలిపారు. తమ సొంత కార్ అద్దాలు తన వ్యక్తులతోనే పగలగొట్టించి, అందుకు రూ.5 వేలు చెల్లించినట్లు బయటపడిందని తమ దర్యాప్తులో వెల్లడయిందన్నారు. ఈ ఘటనపై పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారని తెలిపారు. ఇప్పటికే ఈ కేసులో బడే జగదీష్, మేడా సంపత్‌కుమార్, వెలిశెట్టి ఆదర్శబాబు, సాయిబాబు, గంగిరెడ్డి ప్రసన్నరెడ్డిలను గుంటూరు పశ్చిమ డిఎస్‌పి అరవింద్ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేశారన్నారు. మీడియా పేరు దుర్వినియోగం చేసి తప్పుడు ప్రచారాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని జిందాల్ తెలిపారు. ఒక న్యూస్ ఛానల్‌లో పనిచేస్తున్న కన్నెగంటి అరుణ్‌బాబు అనే వ్యక్తి పలు నేరాలకు పాల్పడినందుకు అతనిపై గుంటూరు, వినుకొండ, నరసరావుపేటలో మొత్తం ఎనిమిది కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. అలాగే బడే జగదీష్ అనే వ్యక్తి గుంటూరు మిర్చి యార్డులో లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడని గతంలో ఇతనిపై నల్లపాడులో ఘర్షణకు పాల్పడినట్టు కేసు ఉందన్నారు. జెకెసి కళాశాలలో రికార్డు అసిసెంట్‌గా పనిచేస్తున్న మేడా సంపత్‌కుమర్ కూడా పలు నేరాలకు పాల్పడినట్టు తెలిపారు. వెలిశెట్టి ఆదర్శబాబు, సాయిబాబు అనే ఇద్దరు వ్యక్తులు విజ్ఞాన్ కళాశాలలో బిటెక్ చదువుతున్నారని తెలిపారు. అలాగే గంగిరెడ్డి ప్రసన్నరెడ్డి అనే యువకుడు హైదరాబాద్ మల్లారెడ్డి కళాశాలలో బిటెక్ చదువుతున్నారని తెలిపారు. విద్యార్థి దశలోనే నేరాలకు పాల్పడితే జీవితం మొత్తం ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. వారే నేరం చేసి సిఐ మనుషులు తమపై దాడి చేసినట్టు అరుణ్‌బాబు పట్టాభిపురం పోలీసు స్టేషన్‌లో తప్పుడు ఫిర్యాదు చేయించారని తెలిపారు.

రాజీవ్ గృహకల్పలో సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

సుందరయ్య నగర్‌లో పర్యటిస్తున్న కమిషనర్

అడవితక్కెళ్లపాడులోని రాజీవ్‌గృహకల్ప సముదాయంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, పారిశుధ్య సమస్యలను వారం రోజుల్లోగా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులకు స్పష్టం చేశారు. గురువారం కమిషనర్ రాజీవ్ గృహకల్ప సముదాయాన్ని, పుచ్చలపల్లి సుందరయ్య కాలనీలో అసంపూర్తిగా ఉన్న రోడ్లను, విద్యానగర్, అంకిరెడ్డిపాలెంలో అభివృద్ధి పనులను ప్రత్యక్ష్యంగా పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అడవితక్కెళ్లపాడు రాజీవ్ గృహకల్ప సముదాయాల్లో తాగునీటిని ట్యాంక్‌కి ఎక్కించి, ప్లాట్‌లకు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఏఈని ఆదేశించారు. ట్యాంక్‌కి ఎక్కించేప్పుడు ఎవరైనా నేరుగా పైప్‌లైన్‌కి అనధికారికంగా కనెక్షన్ తీసుకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి బ్లాక్‌లో నివశిస్తున్న వారికి తాగునీటి సరఫరా నిర్వహణపై వివరాలు తెలిపి ఒకరికి భాధ్యత అప్పగించాలన్నారు. కామన్ సెప్టిక్ ట్యాంక్‌ని కూడా శు భ్రం చేయించాలన్నారు. బ్లాక్‌ల మధ్యలో వ్యర్థాలు వేయడం వలన స్థానికంగా ఉండే వారికే దుర్వాసన, వ్యాధుల వ్యాప్తి జరిగే ప్రమాదం ఉందని, ప్రస్తుతం వ్యర్థాలను ప్రజారోగ్య విభాగ అధికారులు శుభ్రం చేయి స్తారని, ఎవరైనా వ్యర్థాలు వేస్తే వారికి భారీ మొత్తంలో అపరాధ రుసుం విధిస్తామని హెచ్చరించారు. సుందరయ్య కాలనీలో రోడ్ల ఏర్పాటుకు టెండర్ పొంది, అసంపూర్తిగా చేపట్టిన కాంట్రాక్టర్లకు నోటీసులు జారీచేసి, పనులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఏఈ, డిఈఈలను ఆదేశిం చారు. అంకిరెడ్డిపాలెం, విద్యానగర్‌లో అభివద్ధి పనులను తనిఖీచేసి, పనుల్లో నాణ్యత లేకుంటే బిల్లులు చెల్లింపు నిలిపివేస్తామన్నారు. ప్రతి పని జరిగే సమయంలోనే క్వాలిటీ కంట్రోల్ ఏజన్సీ దృష్టికి తీసుకెళ్లి రికార్డ్ చేయాలని ఆదేశించారు. పర్యటనలో కార్పొరేటర్ బి.స్మితపద్మజ, డిఈఈలు రమేష్ బాబు, సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రకృతి వైపరీత్యాలపై ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

టిజెపిఎస్ కాలేజి ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో చల్లావారిపాలెంలో ఏర్పాటు చేసిన వారం రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా గురువారం ప్రకృతి వైపరీత్యాలు- తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాహితీ అకాడమీ సెక్రటరీ, గేమ్స్ అండ్ స్పోర్ట్స్ శిక్షకులు ఆర్.శివాజీ హాజరై మాట్లాడుతూ సహజంగా సంభవించే ప్రకృతివైపరీత్యాలు, మానవ తప్పిదాల వలన సంభవించే విపత్తులు, భూకంపాలు, తుపానులు, వేడి గాలులు, అగ్ని పర్వతాలు విస్ఫోటనం, వరదలు రావడం, కొండ చరియలు పడటం వంటివని, ఆకస్మాత్తుగా జరిగే వైపరీత్యాలనుండి మనల్ని, మనతో పాటు సాటి మనుషులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైన ఉందన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు అటువంటి సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా, ధైర్యంగా పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆరుదల సాంబశివరావు, సెక్రటరీ సత్యానంద్, జాతీయ సేవాపథక కార్యక్రమ నిర్వహణ అధికారులు డాక్టర్ జె.వి.సుధీర్ కుమార్, ఆర్.జయ శైలజ, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

శివాజీని సత్కరిస్తున్న విద్యార్థులు